www.toliadugudaily.com
www.epaper.toliadugudaily.com

# తొలిఅడుగు

తెలుగు దిన పత్రిక

చందానగర్‌లో కళ్యాణ్ జ్యువెలర్స్ కొత్త షోరూమ్‌ను ప్రారంభించిన సూపర్‌స్టార్ నాగార్జున



3

హైదరాబాద్ | సంపుటి : 01 | సంచిక : 134 | శనివారం | 29 - 03 - 2025 | ఎడిటర్ : పి. జయరాం | పేజీలు : 8 | వెల : 4

## నిర్మలమ్మ సంచలన వ్యాఖ్యలు



తొలిఅడుగు, న్యూఢిల్లీ : మరికొద్ది రోజుల్లో కొత్త ఆర్థిక సంవత్సరం ప్రారంభం కానుంది. అలాంటి వేళ కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ లోక్‌సభలో కీలక వ్యాఖ్యలు చేశారు. మీ అకౌంట్ ఖాతాలకు వాట్సప్, ఈ మెయిల్‌తోపాటు టెలిగ్రాఫ్‌ను యాక్సెస్ చేసుకోవచ్చని తెలిపారు. అయితే వాటిని ఆదాయపు పన్ను శాఖ అధికారులు ఓ కంట కనిపెడతారని చెప్పారు. ఆదాయపు పన్ను బిల్లు -2025ను అనుసరించి ఈ తరహా చర్యలు ఉంటాయని పేర్కొన్నారు. గురువారం 2

## 11ఏళ్ల టెక్ పిడుగు అఖిల్‌కు మంత్రి అభినందనలు



తొలిఅడుగు, అమరావతి : విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్‌ను 11 ఏళ్ల టెక్ పిడుగు అఖిల్ ఆకెళ్ల కలిశారు. ఈ సందర్భంగా టెక్నాలజీలో అద్భుత ప్రతిభను కనబరుస్తున్న అఖిల్‌ను మంత్రి అభినందించారు. ఈరోజు (శుక్రవారం) ఉదయం ఉండవల్లిలోని నివాసంలో తన తండ్రితో కలిసి మంత్రి లోకేష్‌ను అఖిల్ కలుసుకున్నారు. 11 ఏళ్ల అఖిల్ యూకేలో విద్యను అభ్యసిస్తున్నారు. చిన్న వయసులోనే టెక్నాలజీ రంగంలో అద్భుత ప్రతిభను కనబరుస్తున్నాడు అఖిల్. ఈ రంగంలో ఎన్నో మైలురాళ్లను సాధించాడు. అఖిల్‌కు మైక్రోసాఫ్ట్ ధృవీకరించిన అజ్యూర్, డేటా, సెక్యూరిటీతో పాటు ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ ఫౌండేషన్ కోర్సుల్లో సర్టిఫికేషను పొందారు. యూకేలో నిర్వహించిన పలు టెక్ సమ్మిట్‌లలో చిన్నారి 2

## అత్యంత శక్తిమంతమైన భారతీయుల జాబితాలో

# రేవంత్‌రెడ్డికి 11 స్థానం

- విధానపరమైన కీలక నిర్ణయాలతోనే గుర్తింపు!
- అగ్రస్థానంలో ప్రధాని నరేంద్ర మోదీ.. 9వ స్థానంలో రాహుల్
- ఆంధ్రప్రదేశ్ సీఎం చంద్రబాబుకు 14వ స్థానం

తొలిఅడుగు, హైదరాబాద్ : రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దేశంలోని అత్యంత శక్తిమంతమైన వ్యక్తుల జాబితాలో తన స్థానాన్ని మెరుగుపర్చుకున్నారు. గత ఏడాదితో పోలిస్తే ఈ సారి ఏకంగా 11 స్థానాలు ఎగబాకారు. దేశంలోని వివిధ రంగాల్లో అత్యంత శక్తిమంతులైన 100 మంది ప్రముఖులతో 'ఇండియన్ ఎక్స్‌ప్రెస్-2025' జాబితాను విడుదల చేసింది. ఇందులో సీఎం రేవంత్‌రెడ్డికి 28వ స్థానం దక్కింది. గత ఏడాది ఈ జాబితాలో ఆయన 39వ స్థానంలో నిలిచారు. జాబితాలో ప్రధాని నరేంద్ర మోదీ అగ్రస్థానంలో నిలిచారు. నిరుడూ ఆయన నంబర్ వన్‌గానే ఉన్నారు. రెండో స్థానంలో కేంద్ర హోం మంత్రి అమిత్ షా, మూడో స్థానంలో కేంద్ర విదేశాంగ మంత్రి ఎస్.జైశంకర్ నిలిచారు. తర్వాత (పది స్థానాల్లో) వరసగా ఆరెస్సెస్ చీఫ్ మోహన్ భాగవత్, కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్, యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్, కేంద్ర మంత్రులు 2



## జస్టిస్ వర్మపై పిటిషన్‌ను కొట్టివేసిన సుప్రీం



తొలిఅడుగు, న్యూఢిల్లీ : అధికారిక నివాసంలో పెద్దఎత్తున నోట్ల కట్టలు బయటపడిన ఆరోపణలను ఎదుర్కొంటున్న ఢిల్లీ హైకోర్టు జడ్జి యశ్వంత్ వర్మ పై ఎఫ్ఐఆర్ నమోదుకు ఆదేశించాలని కోరుతూ దాఖలైన పిటిషన్‌ను సుప్రీంకోర్టు శక్రవారంనాడు తోసిపుచ్చింది. మందు అంతర్గత 2

## వరుస ఎదురుదెబ్బలతో ఉక్కిరిబిక్కిరి



తొలిఅడుగు, విజయవాడ : వైసీపీ నేత, మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీకి మరోసారి భారీ షాక్ తగిలింది. గన్నవరం టీడీపీ ఆఫీసుపై దాడి ఘటనలో ఫిర్యాదుదారుడు సత్యవర్ధన్ కిడ్నాప్ కేసులో వంశీకి చుక్కెదురైంది. ఈ కేసులో వంశీ దాఖలు చేసిన బెయిల్ పిటిషన్‌ను విజయవాడ ఎస్సీ ఎస్టీ కోర్టు డిస్మిస్ చేసింది. ఈ 2

## నీటి సమస్యలపై స్పెషల్ ఫోకస్




తొలిఅడుగు, హైదరాబాద్ : వేసవి దృష్ట్యా తెలంగాణ ప్రభుత్వం స్పెషల్ ఫోకస్ పెట్టింది. వేసవి కాలంలో నీటి సమస్యలు రాకుండా పటిష్ట చర్యలు తీసుకుంటుంది. ఈ మేరకు ఎర్ర మంజిల్‌లోని మిషన్ భగీరథ కార్యాలయంలో సీఈ, ఎస్ఈ, ఈఈ, 2

## 2 శాతం డీఏ పెంచుతూ కేంద్ర సర్కార్ నిర్ణయం!



తొలిఅడుగు, న్యూఢిల్లీ : భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అధ్యక్షతన జరిగిన కేంద్ర మంత్రివర్గ సమావేశం కీలక నిర్ణయం తీసుకుంది. కేబినెట్ భేటీలో కేంద్ర ఉద్యోగులకు శుభవార్త అందించింది. కరవు భత్యం 2 శాతం పెంచేందుకు ఆమోదం తెలిపింది. మార్చి నెలలో ప్రభుత్వం కరువు భత్యం పెంపును ప్రకటించింది. దీంతో 53% నుండి 55%కి పెంచూ నిర్ణయం తీసుకుంది. అయితే, గత 78 నెలల్లో కేంద్ర ఉద్యోగులకు కరువు భత్యంలో ఇది అత్యధిక పెరుగుదల అవుతుంది. కాగా ఉద్యోగులకు

## విజయ్‌కుమార్‌కు నోటీసులు




తొలిఅడుగు, అమరావతి : వైసీపీ ప్రభుత్వ హయాంలో సాక్షి, బ్లూ మీడియాకు దోచి పెట్టిన కేసులో ఐ అండ్ పీఆర్ మాజీ కమిషనర్ తుమ్మా విజయ్‌కుమార్ రెడ్డికి ఏసీబీ అధికారులు 2

## ఏప్రిల్ 22 నుంచి ఆ రైళ్లు సికింద్రాబాద్ వెళ్లవు




తొలిఅడుగు, హైదరాబాద్ : పూర్తిస్థాయిలో ఈ స్టేషన్‌ను వినియోగంలోకి తెచ్చేందుకు యంత్రాంగం చర్యలు తీసుకుంటోంది. విశాఖ నుంచి హైదరాబాద్ మీదుగా ఇతర ప్రాంతాలకు వెళ్లే రైళ్లను సికింద్రాబాద్ స్టేషన్‌కు పంపకుండా చర్లపల్లి నుంచి వెళ్లేలా మళ్లించనున్నారు. ఇప్పటికే దీని మీద నిర్ణయం తీసుకున్నారు. 2

## విశాఖలో జర్నలిస్టునంటూ వ్యక్తి హల్‌చల్

తొలిఅడుగు, విశాఖపట్నం : అక్కయ్యపాలెంలోని ఐస్‌క్రీం పార్లర్‌లో జర్నలిస్టు నం టూ ఓ వ్యక్తి హల్‌చల్ చేశాడు. రిపోర్టర్ నంటూ ఐస్‌క్రీం పార్లర్ సిబ్బందిపై దాడికి పాల్పడ్డాడు. పార్లర్‌లో ఐస్‌క్రీం తీసుకు న్నాడు. డబ్బులు అడిగినందుకు సిబ్బందిపై దాడి చేశాడు. దాడి చేసిన వ్యక్తి మద్యం మత్తులో ఉన్నట్లు పార్లర్ సిబ్బంది చెబుతు న్నారు. దాడి ఘటన దృశ్యాలు సీసీ కెమె రాలో రికార్డు అయ్యాయి. దాడి చేసిన దృశ్యాలు సోషల్ మీడియాలో వైరల్ అవుతు న్నాయి. తాము తిన్న ఐస్ క్రీంకు డబ్బులు అడిగినందుకు ఆ వ్యక్తి సిబ్బందిపైనే దాడి చేశాడు. తననే డబ్బులు అడుగుతావా.. జర్నలిస్టునంటూ బెదిరించాడు.

## నటి విష్ణు ప్రియకు హైకోర్టులో ఎదురు దెబ్బ




2

తొలిఅడుగు, హైదరాబాద్ : బెట్టింగ్ యాప్‌ల కేసులో నటి విష్ణుప్రియకు తెలంగాణ హైకోర్టులో ఎదురు దెబ్బ తగిలింది. మియాపూర్ పోలీసులు తనపై నమోదు చేసిన ఎఫ్ఐఆర్ కొట్టేయాలంటూ ఆమె హైకోర్టులో ఇటీవల పిటిషన్ దాఖలు చేసింది. ఈ పిటిషన్‌ను శుక్రవారం తెలంగాణ హైకోర్టు విచారించింది. ఎఫ్ఐఆర్

## నిర్మలమ్మ సంచలన వ్యాఖ్యలు

లోక్‌సభలో ఆమె మాట్లాడుతూ.. ఈ కొత్త బిల్లు వల్ల కొత్త సాంకేతికతతో పన్ను అమలుకు సంబంధించని వివరాలను ఆమె వివరించారు. క్రిప్టోకరెన్సీ వంటి వర్చువల్ ఆస్తులు విస్మరించబడకుండా చూసుకోవడానికి ఇది సహాయపడుతుందన్నారు. డిజిటల్ ఖాతాల నుండి వచ్చే ఆధారాలను అధికారులు కోర్టులో పన్ను ఎగవేతను నిరూపించడంతోపాటు పన్ను ఎగవేత ఖచ్చితమైన మొత్తాన్ని లెక్కించడానికి ఈ ఆధారాలను అందిస్తాయన్నారు. ఆదాయపు పన్ను చట్టం 1961 స్థానంలో ఆదాయపు పన్ను బిల్లు -2025ను కేంద్రం తీసుకు వచ్చిందని ఈ సందర్భంగా ఆమె గుర్తు చేశారు. ప్రభుత్వం లెక్కల్లో చూపని నగదు, చట్టవిరుద్ధ కార్యకలాపాలను గుర్తించడానికి ఈ బిల్లు అనుమతి ఇస్తుందన్నారు. అక్రమ కార్యకలాపాల కోసం వినియోగిస్తున్న లెక్కల్లో చూపని నగదును గుర్తించేందుకు ఈ బిల్లు ఉపయోగపడుతుందని ఆమె వివరించారు.

## జస్టిస్ వర్మపై పిటిషన్‌ను కొట్టివేసిన సుప్రీం



మొదటిపేజీ తరువాయి

విచారణ పూర్తి కావాలని న్యాయమూర్తులు అభయ్ ఓకా, ఉజ్జల్ భుయాన్‌తో కూడిన ధర్మాసనం అభిప్రాయపడింది. అంతర్గత విచారణలో ఆయన (జస్టిస్ వర్మ) దోషిగా తేలితే ఎఫ్ఐఆర్ నమోదుకు కానీ, పదవి నుంచి తొలగించాలని ప్రభుత్వానికి సిఫారసు చేయడం కానీ జరుగుతుందని ధర్మాసనం తెలిపింది. ప్రస్తుతం ఇన్-హౌస్ ఎంక్వయిరీ జరుగుతున్నందున నివేదిక అనంతరమే ఏమి చేయాలనే దానిపై చాలా అప్షన్లు ఉంటాయని సుప్రీం ధర్మాసనం పేర్కొంటూ పిటిషన్‌ను కొట్టివేసింది. జస్టిస్ వర్మపై వచ్చిన ఆరోపణలపై అంతర్గత విచారణకు ముగ్గురు సభ్యుల కమిటీని మార్చి 22న భారత ప్రధాన న్యాయమూర్తి (సీజేఐ) నియమించారు. త్రిసభ్య కమిటీ జస్టిస్ వర్మను ఈ వారంలో కలిసే అవకాశం ఉంది. ఈ క్రమంలో లుథేన్స్ ఢిల్లీ నివాసానికి వచ్చిన న్యాయమూర్తులు సిద్ధార్థ్ అగర్వాల్, మనేక గురుస్వామి, అరుంధతి కట్జు, తారా నరూలాను న్యాయసలహాల కోసం జస్టిస్ వర్మ సంప్రదించినట్టు తెలుస్తోంది. తుగ్లక్ క్రిసెంట్‌లోని జస్టిస్ వర్మ నివాసాన్ని ఇటీవల త్రిసభ్య కమిటీ సందర్శించింది. జస్టిస్ వర్మను అలహాబాద్ హైకోర్టుకు తిప్పిపంపాలని సుప్రీంకోర్టు కొలిజియం ఇటీవల సిఫారసు చేసింది. అయితే, ఆయనను అలహాబాద్ హైకోర్టుకు బదిలీ చేయడాన్ని అలబాబాద్ హైకోర్టు బార్ అసోసియేషన్ వ్యతిరేకించింది. న్యాయవ్యవస్థపై నమ్మకం పెంచేదుకు జస్టిస్ వర్మపై సమగ్ర దర్యాప్తు జరపాలని, అభిశంసనకు సిఫారసు చేయాలని బార్ అసోసియేషన్ డిమాండ్ చేసింది. వర్మ పాత కేసుల్లో తీర్పులను కూడా పునఃసమీక్షించాలని కోరింది.

## 11ఏళ్ల టెక్ పిడుగు అఖిల్‌కు మంత్రి అభినందనలు

మొదటిపేజీ తరువాయి

పాల్గొన్నారు. అమరావతిలో జరుగనున్న సమాచార, సాంకేతిక అభివృద్ధిలో భాగస్వామ్యం అయ్యేందుకు అఖిల్ ఆసక్తి కనబర్చడంతో త్వరలోనే కలుస్తానని గతంలో మంత్రి హామీ ఇచ్చారు. ఇచ్చిన మాట ప్రకారం అఖిల్‌ను కలిసిన మంత్రి.. టెక్నాలజీలో అద్భుత ప్రతిభను కనబరుస్తున్నందుకు చిన్నారిని అభినందించారు. మరిన్ని విజయాలు సాధించాలని మంత్రి లోకేష్ ఆకాంక్షించారు.

## వరుస ఎదురుదెబ్బలతో ఉక్కిరిబిక్కిరి

మొదటిపేజీ తరువాయి

కీలక వ్యాఖ్యలు చేసింది. సత్యవర్ధన్ కిడ్నాప్ కేసులో ప్రాసుక్యూషన్ తరపు వాదనలను తాము పరిగణన లోకి తీసుకోలేదని తెలిపింది. అలాగే సత్య వర్ధన్ కిడ్నాప్ కేసులో ఐఓకు, ప్రాసిక్యూషన్ జాయింట్ డైరెక్టర్ న్యాయస్థానం షోకాజ్ నోటీసులు జారీ చేసింది. బెయిల్ పిటిషన్ వాదనల సందర్భంగా కోర్టును ధిక్కరించేలా వ్యవహరించారని ఎస్సీ ఎస్టీ కేసుల ప్రత్యేక న్యాయస్థానం వెల్లడించింది. కాగా.. సత్యవర్ధన్ కిడ్నాప్ కేసులో అరెస్ట్ అయిన వంశీ ప్రస్తుతం విజయవాడ జైలులో రిమాండ్ ఖైదీగా ఉన్నారు. ఈ కేసులో బెయిల్ మంజూరు చేయాలని పిటిషన్ వేశారు. మూడు విడుతలుగా ఇరువర్గాల వాదనలు విన్న న్యాయాధికారి బెయిల్‌ను డిస్మిస్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా పలు కీలక వ్యాఖ్యలను ఆర్డర్‌లో పొందుపర్చారు న్యాయాధికారి. వంశీ బెయిల్ పిటిషన్‌కు సంబంధించి వాదనల సమయంలో విచారణాధికారి, ప్రాసిక్యూషన్ తరపున వాదనలు వినిపించిన సమయంలో కొన్ని అభ్యంతరాలను లేవత్తుతూ కోర్టు సమయాన్ని వృధా చేశారని న్యాయాధికారి అభిప్రాయపడ్డారు. ఈ నేపథ్యంలో కొన్ని అనవసర వ్యాఖ్యలు చేసినట్లు అభిప్రాయపడుతూ ఐఓ, ప్రాసిక్యూషన్‌కు షోకాజ్ నోటీసులు జారీ చేయాలని ఉత్తర్వుల్లో పొందుపర్చారు.

## నటి విష్ణు ప్రియకు హైకోర్టులో ఎదురు దెబ్బ

మొదటిపేజీ తరువాయి

కొట్టేసేందుకు.. అలాగే ఈ దర్యాప్తుపై స్టే విధించేందుకు హైకోర్టు నిరాకరించింది. అంతేకాకుండా..ఈ కేసులో పోలీసులకు సహకరించాలని విష్ణు ప్రియను హైకోర్టు ఆదేశించింది. అలాగే చట్ట ప్రకారం ముందుకు వెళ్లాలని పోలీసులకు హైకోర్టు స్పష్టం చేసింది. బెట్టింగ్ యాప్‌లపై ప్రచారం చేసిన పలువురు నటులు, ఇన్‌ఫ్లూయన్సర్లపై మియాపూర్‌తోపాటు పంజాగుట్ట పోలీసులు పలు కేసులు నమోదు చేసిన సంగతి తెలిసిందే. ఆ క్రమంలో వారిని పోలీస్ స్టేషన్‌కు పిలిపించి విచారిస్తున్నారు. ఈ నేపథ్యంలో ముందస్తుగా పలువురు హైకోర్టును ఆశ్రయిస్తున్నారు. బెయిల్ పొందేందుకు పిటిషన్లు దాఖలు చేస్తున్నారు.

## అత్యంత శక్తిమంతమైన భారతీయుల జాబితాలో రేవంత్‌రెడ్డికి 11 స్థానం

రాజ్‌నాథ్ సింగ్, అశ్వినీ వైష్ణవ్, ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, ప్రముఖ పారిశ్రామికవేత్త ముకేశ్ అంబానీ ఉన్నారు. 100 మంది జాబితాలో దేశంలోని రాజకీయ, వ్యాపార, క్రీడా, వినోద రంగాల్లో అత్యంత ప్రభావవంతమైన వ్యక్తులు ఉన్నా రు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్ర భుత్వం ఏర్పాటైన తర్వాత పాలనలో తీసుకొచ్చిన మార్పులు, వ్యూహాత్మక రాజకీయ కార్యకలాపాలతో సీఎం రేవంత్‌రెడ్డికి ఈ గుర్తింపు లభించింది. తనదైన దూకుడుతో దేశ రాజకీయాల్లో చూపుతున్న ప్రభావం, నాయకత్వ లక్షణాల తో ఆయన ర్యాంకు ఈ సారి బాగా మెరుగుపడింది. ప్రాంతీయ అవసరాలను జాతీయ ప్రాధాన్యాలతో సమన్వయం చేయగలిగిన మేధో సంపత్తి, వ్యూహాత్మక దృక్పథం రేవంత్‌ను కీలక నాయకునిగా నిలిపేలా చేశాయి. ఇక ఈ జాబితాలో ఏపీ సీఎం చంద్రబాబు 14 స్థానంలో నిలిచారు. ఆయనకు ఈ ఏడాది కొత్తగా జాబితాలో చోటు దక్కడం గమనార్హం. ఈ సారి సినీ నటుడు అల్లు అర్జున్‌కూ చోటు దక్కింది. ఆయన 92వ స్థానంలో నిలిచారు.

– విధానపరమైన నిర్ణయాలతో..

రైతు కుటుంబాలకు రూ.21 వేల కోట్ల రుణ మాఫీ చేయడం, ధాన్యానికి రూ.500 బోనస్ ఇవ్వడం, మహిళా సంఘాలకు సోలార్ పవర్ ప్లాంట్లు, పెట్రో ల్ బంకులు, ప్రీమియం రిటైల్ స్టోర్ల వంటి వ్యాపార అవకాశాలను కల్పించడం, యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ ఏర్పాటు, ట్రాఫిక్ విభాగంలో ట్రాన్స్‌జెండర్ల నియామకం వంటి అనేక నిర్ణయాలు రేవంత్‌రెడ్డికి ఆదరణ పెరగడానికి కారణమయ్యాయి.

## నీటి సమస్యలపై స్పెషల్ ఫోకస్

మొదటిపేజీ తరువాయి

సీతక్క సమీక్ష సమావేశం నిర్వహించారు. జిల్లాల వారీగా తాగు నీటి సరఫరాపై సమీక్షలో మంత్రి సీతక్క చర్చించారు. క్షేత్రస్థాయి పరిస్థితులు ఎప్పటికప్పుడు నివేదించాలని అన్నారు. వారంలో నాలుగు రోజులు మిషన్ భగీరథ ఇంజనీర్లు క్షేత్రస్థాయిలోనే ఉండాలని చెప్పారు. మండలాన్ని యూనిటీగా తీసుకుని ఎంపీడీవో, ఇంట్రా ఏఈ, గ్రిడ్ ఏఈ, మండల స్పెషల్ ఆఫీసర్‌లతో కమిటీలు ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. ఈ కమిటీలు సమన్వయంతో పని చేసి ఎక్కడ తాగునీటి సమస్యలు లేకుండా చూడాలని చెప్పారు. వరుసగా పండుగలు వస్తున్నాయని.. ప్రజలంతా ఊర్లలోనే ఉంటారు..మూడు రోజుల పాటు తాగునీటి సరఫరాకు ఇబ్బందులు రావద్దని సూచించారు. అత్యవసర పరిస్థితుల్లో వినియోగించుకునే విధంగా ప్రత్యేక నిధులను కేటాయిస్తున్నామని తెలిపారు. పంచాయతీరాజ్ రోడ్లు, ఆర్ అండ్ బీ రోడ్లు, ఎలక్ట్రిసిటీ పనుల వల్ల ఎక్కడెక్కడ మిషన్ భగీరథ పైపులు దెబ్బతింటున్నాయో చూడాలని వాటిని వెంటనే మరమ్మతులు చేయించాలని ఆదేశించారు. దీనివల్ల అక్కడక్కడ తాత్కాలికంగా కొన్ని సమస్యలు తలెత్తుతున్నాయని చెప్పారు. జిల్లా కలెక్టర్లతో, వర్క్ ఇన్స్‌స్పెక్టర్లతో సమన్వయం చేసుకొని అభివృద్ధి పనుల సందర్భంగా మిషన్ భగీరథ పైపులు డ్యామేజ్ కాకుండా చూసుకోవాలని సూచించారు. నీటి సరఫరాలో ఏదైనా సమస్యలు తలెత్తితే.. ప్రత్యామ్నాయ ఏర్పాట్లను సిద్ధం చేసుకోవాలని చెప్పారు.

స్థానికంగా నీటి వనరులు అందుబాటులో ఉన్నచోట బోర్ వెల్స్‌ను హైర్ చేసుకోవాలని సూచించారు. గత పదేళ్లలో వేల సంఖ్యలో బోర్లను పట్టించుకోలేదని అన్నారు. తాము వాటన్నిటిని మరమ్మతులు చేసి సిద్ధంగా ఉంచామని చెప్పారు. మిషన్ భగీరథ వ్యవస్థ ఏర్పాటు గాని గ్రామాలను ప్రత్యేకంగా పరిగణించాలని అన్నారు. కొందరు తమ వీధుల్లో బోర్లు వేయించుకునేందుకు తాగునీటి సమస్యలు ఉన్నట్లుగా చెబుతున్నారన్నారు. తాగునీటి సరఫరాకు అవసరమైనంత నీటి నిల్వలు ఉన్నాయని తెలిపారు. కొత్త బోర్ల వైపు వెళ్లకుండా ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. ఎమ్మెల్యేలతో కలిసి మిషన్ భగీరథ అధికారులు సమావేశం కావాలని అన్నారు. వారి అభిప్రాయాలకు అనుగుణంగా నీటి సరఫరాపై చర్యలు తీసుకోవాలని మంత్రి సీతక్క ఆదేశించారు.

## 2 శాతం డీఏ పెంచుతూ కేంద్ర సర్కార్ నిర్ణయం!

మొదటిపేజీ తరువాయి

అవుతుంది. కాగా ఉద్యోగులకు డీఏను రెండు నెలల బకాయిలను కలిపి మార్చి నెల జీతంతో పాటు ఇస్తారు. కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు ప్రస్తుత ద్రవ్యోల్బణ రేటు, వారి మూల వేతనం ఆధారంగా కరవు భత్యం చెల్లిస్తారు. అయితే పెన్షనర్లకు కరవు ఉపశమనం లభిస్తుంది. ఉద్యోగులు, పెన్షనర్లపై ద్రవ్యోల్బణ భారాన్ని తగ్గించడమే కేంద్ర సర్కార్ లక్ష్యం. ద్రవ్యోల్బణ రేటు ఆధారంగా ప్రభుత్వం దీనిని సంవత్సరానికి రెండుసార్లు మారుస్తుంది. కొత్త కరవు భత్యం రేట్లు జనవరి నుండి జూన్ అర్ధ సంవత్సరానికి, తరువాత జూలై నుండి డిసెంబర్ అర్ధ సంవత్సరానికి వర్తిస్తాయి. ప్రభుత్వం ప్రకటించిన కరువు భత్యం ప్రయోజనం ప్రభుత్వ ఉద్యోగులకు, ప్రభుత్వ రంగ సంస్థలలో అంటే ప్రభుత్వ సంస్థలలో పనిచేసే వారికి మాత్రమే అందుబాటులో ఉంటుంది. ప్రైవేట్ రంగంలో పనిచేసే వారికి దీనివల్ల ఎటువంటి ప్రయోజనం లభించదు. ఈసారి ప్రభుత్వం డీఏను 2% పెంచింది. ఈ పెంపు తర్వాత, ప్రభుత్వ ఉద్యోగుల కరువు భత్యం 53% నుండి 55%కి పెరిగింది. జూలై-డిసెంబర్ 2024 సంవత్సరానికి ఆల్ ఇండియా కన్స్యూమర్ ప్రైస్ ఇండెక్స్ డేటా ఆధారంగా ఈ పెరుగుదల జరిగింది. ఒక ఉద్యోగి మూల జీతం రూ. 18 వేలు అయితే, 2 శాతం పెరిగిన తర్వాత, అతనికి ప్రతి నెలా రూ. 360 అదనంగా లభిస్తుంది. ఈ విధంగా, ఒక సంవత్సరంలో రూ. 4,320 అదనపు ఆదాయం ఉంటుంది. మరోవైపు, ఒక పెన్షనర్ ప్రాథమిక పెన్షన్ రూ. 9,000 అయితే, 2 శాతం పెరుగుదలతో, అతను ప్రతి నెలా రూ. 180 అదనంగా పొందుతారు.

## ఏప్రిల్ 22 నుంచి ఆ రైళ్లు సికింద్రాబాద్ వెళ్లవు

ప్రస్తుతానికి నాలుగు రైళ్లను మళ్లిస్తుండగా వాటికి సికింద్రాబాద్ స్టేషన్‌ను తప్పించారు. లోకమాన్య తిలక్ నుంచి విశాఖపట్నం వెళ్లే రైలు ఏప్రిల్ 22 నుంచి చర్లపల్లి మీదుగా రాకపోకలు సాగించనుంది. విశాఖపట్నం నుంచి లోకమాన్య తిలక్ వెళ్లే రైలు ఏప్రిల్ 24 నుంచి చర్లపల్లి మీదుగా రాకపోకలు సాగించనుంది. సంబల్‌పూర్-నాందేడ్ సూపర్ ఫాస్ట్ రైలు ఏప్రిల్ 25 నుంచి చర్లపల్లి మీదుగా రాకపోకలు సాగించనుంది. అలాగే నాందేడ్-సంబల్‌పూర్ సూపర్ ఫాస్ట్ రైలు ఏప్రిల్ 26 నుంచి చర్లపల్లి మీదుగా రాకపోకలు సాగించనుంది. ఇవి వారానికి మూడు రోజులు మాత్రమే నడుస్తాయి.

మొదటిపేజీ తరువాయి



## మరోసారి విజయ్‌కుమార్‌కు ఏసీబీ నోటీసులు

మొదటిపేజీ తరువాయి



మరోసారి నోటీసులు జారీ చేశారు. అయితే ఈసారి నోటీసులో విచిత్రాలు బయటపడ్డాయి. ఏప్రిల్ 2న గుంటూరు ఏసీబీ ప్రాంతీయ కార్యాలయంలో విచారణకు రావాలని ఆదేశాలు జారీ చేశారు ఏసీబీ అధికారులు. ఈ కేసులో నమోదైన ఎఫ్ఐఆర్‌లో ప్రస్తుత దశలో మిమ్మల్ని అరెస్ట్ చేయబోమని నోటీసులో పేర్కొంది. 2024 నవంబర్ 14న అవినీతి నిరోధక చట్టంలోని సెక్షన్ 7 ప్రకారం నమోదైన కేసులో విచారణకు రావాలని ఆదేశాలు జారీ చేసింది. కేసు విచారణ సందర్భంగా అవసరమైన డాక్యుమెంట్లు అన్ని తీసుకురావాలని తెలిపింది. ఈసారి విచారణకు రాని పక్షంలో బీఎన్ఎస్-ఎస్‌లో సెక్షన్ 35 (6) కింద అరెస్ట్ చేస్తామని ఏసీబీ పేర్కొంది. అయితే విజయ్‌ను అరెస్ట్ చేయబోమంటూ నోటీసులో ఏసీబీ చేర్చిన అంశంపై హైకోర్టు ప్రభుత్వ న్యాయవాదులు, న్యాయవాదులు, తెలుగుదేశం పార్టీ వర్గాలు కూడా తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తున్నాయి. గతంలో విచారణకు హాజరుకావాలి అని ఏసీబీ నోటీసులు ఇవ్వగా.. తనకు తీరిక లేదని విజయకుమార్ రెడ్డి డుమ్మా కొట్టిన విషయం తెలిసిందే.

తొలిఅడుగు
తెలుగు దిన పత్రిక

# లచం తీసుకుంట్టు దొరికి పోయిన ఎ ఓ. సురేందర్ రెడ్డి



తొలి అడుగు, మార్చి 27 కుత్బుల్లాపూర్ : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండగల్ సబస్టేషన్ లో గురువారం మధ్యాహ్నం ఎ ఓ ఎస్. సురేందర్ రెడ్డి, ఎ ఈ , టీ జీ ఎస్ పి డి సి యల్ , జీడిమెట్ల డివిజన్, ఎ సీ బి , సిటీ రేంజ్ యూనిట్-2, అతను అధికారికంగా ఐ.సి.సి. "11కెవి లైన్‌ని మార్చడానికి ఫిర్యాదుదారు భవనానికి కేబుల్ వేయడానికి పని అంచనా వేయడానికి". అక్కడ నిందితుడైన అధికారి తన పబ్లిక్ డ్యూటీని సక్రమంగా నిజాయితీగా నిర్వర్తించాడు.

ఈ సందర్భంగా ఏఓ నుంచి లంచం మొత్తాన్ని స్వాధీనం చేసుకున్నారు. ఎ ఓ కుడి చేతి వేళ్ల కాంటాక్ట్ పోర్షన్ అంటే ఎ ఓ యొక్క ట్రౌజర్ యొక్క కుడి ముందు జేబు రసాయన పరీక్షలో పాజిటివ్ అని తేలింది.

జీడిమెట్ల డివిజన్ ఏఓ ఎస్.సురేందర్‌రెడ్డి, ఏఈ, టీజీఎస్‌పీడీసీఎల్‌ను అరెస్టు చేసి పీఆర్ఎల్ ఎదుట హాజరుపరిచారు. ఎస్ ఈ పి ఎ సీ బి కేసులకు ప్రత్యేక న్యాయమూర్తి, హైదరాబాద్ నాంపల్లిలోని కోర్టు. కేసు విచారణలో ఉంది.

ఫోన్ నంబర్ 1064కి కాల్ చేయండి (టోల్ ఫ్రీ నంబర్)

ఎవరైనా ప్రభుత్వ సేవకుడు లంచం డిమాండ్ చేసినట్లయితే, చట్ట ప్రకారం చర్య తీసుకోవడానికి ఎ సీ బి టోల్ ఫ్రీ నంబర్ 1064ను సంప్రదించాలని ప్రజలను అభ్యర్థించారు. ఎ సీ బి , తెలంగాణ సోషల్ మీడియా ప్లాట్‌ఫారమ్‌లు వాట్సాప్ (9440446106), ఫేస్ బుక్ (తెలంగాణ %ూజదీ), శ%/గతంలో ట్వీటర్ (ఏతెలంగానా ఎ సీ బి ) ద్వారా కూడా సంప్రదించవచ్చున్నారు. బాధితురాలి/ఫిర్యాదుదారు పేరు వివరాలు రహస్యంగా ఉంచనున్నట్లు తెలిపారు.

# చందానగర్‌లో కళ్యాణ్ జ్యువెలర్స్ కొత్త షోరూమ్‌ను ప్రారంభించిన సూపర్‌స్టార్ నాగార్జున

- షో రూమ్ ప్రారంభోత్సవాన్ని పురస్కరించుకుని మెగా
- లాంచ్ ఆఫర్‌లను ప్రకటించిన జ్యువెలరీ బ్రాండ్



తొలిఅడుగు, చందానగర్ : భారతదేశంలో అత్యంత విశ్వసనీయమైన , ప్రముఖ ఆభరణాల బ్రాండ్‌లలో ఒకటైన కళ్యాణ్ జ్యువెలర్స్, హైదరాబాద్‌లోని చందానగర్‌లో తమ షోరూమ్‌ను వైభవంగా ప్రారంభించినట్లు వెల్లడించింది. సూపర్‌స్టార్ నాగార్జున చేతుల మీదగా ప్రారంభించిన ఈ సరికొత్త షోరూమ్ ద్వారా రాష్ట్రంలో బ్రాండ్ కార్యకలాపాలను మరింత విస్తరించటమే లక్ష్యంగా పెట్టుకుంది. ఈ షోరూమ్ కళ్యాణ్ జ్యువెలర్స్ కు చెందిన అద్భుతమైన డిజైన్‌ల శ్రేణిని అందిస్తుంది, వీటిలో ముహూరత్ (వివాహ ఆభరణాల శ్రేణి), ముద్ర (చేతితో రూపొందించిన యాంటిక్ ఆభరణాలు), నిమా (టెంపుల్ జ్యువెలరీ) మరియు మరెన్నో ప్రసిద్ధ బ్రాండ్‌లు ఉన్నాయి.

కళ్యాణ్ జ్యువెలర్స్ కు చెందిన జీవనశైలి ఆభరణాల బ్రాండ్ - కాండెరే ఆవిష్కరణ ద్వారా ఈ ప్రారంభోత్సవ వేడుకలు మరింత ఆకర్షణీయంగా మారాయి. రూ. 10,000/- ధరలతో ప్రారంభమయ్యే కాండెరేలోని ఆభరణాలు ఆదర్శవంతమైన బహుమతిగా నిలుస్తాయి.

సూపర్‌స్టార్ నాగార్జున మాట్లాడుతూ, "కళ్యాణ్ జ్యువెలర్స్ షోరూమ్ ప్రారంభోత్సవంలో పాల్గొనటం చాలా ఆనందంగా ఉందన్నారు. 'ట్రస్ట్ ఈజ్ ఎవ్రీథింగ్' అనే కంపెనీ సిద్ధాంతానికి అనుగుణంగా వారు చూపుతున్న నిబద్ధత పరిశ్రమలో వారిని ప్రత్యేకంగా నిలబెట్టిందన్నారు. మీ అందరినీ కలుసుకునే అవకాశం లభించినందుకు నేను చాలా సంతోషంగా ఉన్నాను" అని అన్నారు

కొత్త షోరూమ్ గురించి కళ్యాణ్ జ్యువెలర్స్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ రమేష్ కళ్యాణరామన్ మాట్లాడుతూ, "ఒక కంపెనీగా, మేము గణనీయమైన మైలురాళ్లను చేరుకున్నాము. గత కొద్ది సంవత్సరాలుగా ఈ ప్రాంతంలో మా కార్యకలాపాలను వ్యూహాత్మకంగా విస్తరించినట్లు తెలిపారు. చందానగర్‌లోని కొత్త షోరూమ్ మా మార్కెట్ స్థానాన్ని మరింత పటిష్టం చేస్తుందని, అదే సమయంలో మా విలువైన కస్టమర్లకు మరింత సౌలభ్యం , అవకాశాలను అందిస్తుందని మేము విశ్వసిస్తున్నాము" అని అన్నారు.



చందానగర్ నూతనంగా ఏర్పాటు చేసిన కళ్యాణ్ జ్యువెలర్స్ షో రూమ్ వారి 425 వ నూతన శాఖ ను కార్పొరేటర్ మంజుల రఘునాథ్ రెడ్డి తో కలిసి ముఖ్యఅతిథిగా పాల్గొని పీఏసీ చైర్మన్, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు రఘునాథ్ రెడ్డి , భవాని, నరేందర్ బల్లా, అనిల్ కావూరి, ప్రవీణ్ రెడ్డి మరియు తదితరులు పాల్గొన్నారు.

# రంజాన్ పండుగకు ఇబ్బందులు లేకుండా వసతుల కల్పన :

- జోనల్ కమిషనర్ ఉపేందర్ రెడ్డి




తొలిఅడుగు శేరిలింగంపల్లి : రంజాన్ పండుగను పురస్కరించుకొని మసీదు వద్ద ఎటువంటి ఇబ్బందులు కలగకుండా తగు వసతులను కల్పిస్తామని శేరిలింగంపల్లి జోనల్ కమిషనర్ ఉపేందర్ రెడ్డి పేర్కొన్నారు. ప్రత్యేక ప్రార్థనలు, వేడుకల నిర్వహణకు ఎటువంటి సమస్యలు లేకుండా అన్ని సౌకర్యాలను జిహెచ్ఎంసి పరంగా కల్పిస్తామన్నారు. జోన్ పరిధిలోని మాదాపూర్ డివిజన్ కాకతీయ హిల్స్ అలంగీర్ మసీదును అధికారుల బృందం, మసీద్ ట్రస్ట్ సభ్యులతో కలిసి జోనల్ కమిషనర్ ఉపేందర్ రెడ్డి శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ... మసీదు వద్ద ప్రత్యేక పారిశుధ్య చర్యలను చేపట్టాలని ,పరిసరాలను పరిశుభ్రంగా తీర్చిదిద్దాలని అధికారులను ఆదేశించారు .వీధి దీపాలను పూర్తిస్థాయిలో ఏర్పాటు చేయాలని ,గుంతలు పడ్డ రహదారులకు తక్షణ మరమ్మతులు పూర్తి చేయాలని సూచించారు. రంజాన్ పండుగను పురస్కరించుకొని పెద్ద సంఖ్యలో మసీదుకు ప్రార్థనలు చేసేందుకు ముస్లింలు వచ్చే అవకాశం ఉన్నందున అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని జోనల్ కమిషనర్ ఉపేందర్ రెడ్డి ఆదేశించారు. కాకతీయ హిల్స్ రోడ్ నెంబర్ 11 నుంచి శ్రావణి హాస్పిటల్ గుట్టల బేగంపేట్ వరకు అనుసంధాన రహదారి నిర్మాణ పనులను యుద్ధ ప్రాతిపదికన ప్రారంభించాలని ,నాణ్యతతో సకాలంలో పూర్తిచేసే ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని ఆయన స్పష్టం చేశారు. పనులపై అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేపట్టాలని పేర్కొన్నారు . అలాగే మియాపూర్ లో ఉన్నటువంటి చెరువులు పెదకుడి చెరువు, పటేల్ చెరువు, కుడికుంట చెరువులను పరిశీలించి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఉప కమిషనర్ మోహన్ రెడ్డి ,ఏసిపి నాగిరెడ్డి ,డి ఈ శ్రీదేవి ,వైద్యాధికారి డాక్టర్ రవి ,ఏఈ ప్రశాంత్ ,ఈద్గా కమిటీ ప్రతినిధులు రియాజ్ ,తదితరులు పాల్గొన్నారు.

# విష ఆహారం తిని ముగ్గురు పిల్లలు మృతి

- తల్లికి తీవ్ర అస్వస్థ...ఆసుపత్రిలో చికిత్స
- మృతిపై అనుమానాలు..?
- అమీన్ పూర్ మున్సిపాలిటీలోని రాఘవేంద్రనగర్ కాలనీలో ఘటన
- విచారణ జరుపుతున్న పోలీసులు






తొలిఅడుగు అమీన్ పూర్: విష ఆహారం తిని ముగ్గురు పిల్లలు మృతి చెందారు. తల్లి తీవ్ర అస్వస్థతో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నది. ఈ హృదయ విదారకఘటన అమీన్ పూర్ మున్సిపాలిటీ పరిధిలోని రాఘవేంద్రనగర్ కాలనీలో గురువారం రాత్రి జరిగింది. ఒకే కుటుంబంలో ముగ్గురు పిల్లలు మృతి చెందడం పై పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల మేరకు...రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండలం మెడక పల్లి గ్రామానికి చెందిన అవురిజింతల చెన్నయ్య గత కొంతకాలంగా కటుంబంతో కలిసి అమీన్ పూర్ మున్సిపల్ పరిధిలోని రాఘవేంద్రనగర్ కాలనీలో అద్దె ఇంట్లో నివాసం ఉంటూ వాటర్ ట్యాంకర్ డ్రైవర్ గా పని చేస్తున్నాడు. చెన్నయ్యకు భార్య రజిత అలియాస్ లావణ్య, ముగ్గురు పిల్లలు సాయిక్రిష్ణ(12), మధుప్రియ(10), గౌతమ్(8) ఉన్నారు. గురువారం రాత్రి 9గంటల సమయంలో పిల్లలతో కలిసి రజిత అన్నం, పెరుగు తిన్నారు. చెన్నయ్య అన్నం, పప్పు మాత్రమే తిన్నాడు. పెరుగు తినలేదు. ఆ తరువాత చెన్నయ్య వాటర్ ట్యాకంర్‌తో చందానరగ్‌కు నీటి సరఫరా కోసం వెళ్లి తిరిగి రాత్రి 11గంటల సమయంలో ఇంటికి తిరిగి వచ్చాడు. భార్య రజిత తలుపులు తీసింది. అప్పటికే పిల్లలు నిద్రపోతున్నారు. అయితే రాత్రి 3గంటల సమయంలో రజితకు తీవ్రమైన కడుపు నొప్పి రావడంతో బిగ్గరగా అరిచింది. చెన్నయ్య పక్కింటి వాళ్ల సహాయంతో తన భార్యను బీరంగూడలోని పానేసియా ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం ఆమె ఆరోగ్య పరిస్థితి బాగానే ఉంది. ఇంట్లో నిద్రిస్తున్న పిల్లలను పరిశీలించగా ముగ్గురు మృతి చెందారు. పిల్లల మృతిపై పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. విష ఆహారం తినడంతోనే మృతి చెందారా..? తినే ఆహారంలో ఎవరైన విషం కలిపారా..లేదా ఇతర కారణాలు ఏమైె ఉంటాయి.. అనే కోణంలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. సంఘటన స్థలాన్ని అమీన్ పూర్ సీఐ నరేశ్, ఎస్ఐ లు విజయ్ రావు, సోమేశ్వరి పోలీస్ సిబ్బందితో కలిసి పరిశీలించి రజిత భర్త చెన్నయ్యను విచారించి పలు వివరాలు నమోదు చేసుకున్నారు. క్లూస్ టీమ్, పోలీస్ లు విచారణ జరుపుతున్నారు.

## యుగాది తెలుగు క్యాలెండర్ ఆవిష్కరణ



తొలిఅడుగు, జనగామ, మార్చి 28 : జనగామ జిల్లా, బచ్చన్నపేట మండలం శ్రీశ్రీశ్రీ ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరుల స్వామి వారి ఆశిస్సులతో త్రైత సిద్ధాంతం వారి ఆధ్వర్యంలో వెలువడ్డ త్రైత శకం 47 యుగాది క్యాలెండర్ ను బచ్చన్నపేట మండల కేంద్రంలో ఎస్ ఐ ఎస్ కె అమిద్,మరియు డిప్యూటీ తహసీల్దార్ ఫన్నీ కిషోర్, కానిస్టేబుల్ రాఖేష్, నర్సిరెడ్డి, తదితరులు ఆవిష్కరించారు.

సంవత్సరం మొదలు యుగాది నుండే మొదలు అవుతుందని యుగాది నుండే మొదలు అయ్యే శ్రీ విశ్వావసు నామ సంవత్సరం తెలుగు క్యాలెండర్ ను ప్రతి యొక్కరు ఇంటిలో వుంచుకోవాలి అని కోరారు.

ఈ కాలసూచికలో ఇంకా చాలా విశేషాల్లో భాగంగా దేవాలయం సంప్రదాయాల్లో ఆత్మజ్ఞానం, తెలుగు పండుగల విశిష్టత, మరియు తెలుగు నెలల విశిష్టత, త్రైత సిద్ధాంత భగవద్గీత శ్లోకముల సారముతో పాటు ప్రతి సమస్యకు పరిష్కార మార్గాలు ఉన్న భగవద్గీత యొక్క సారాంశం ఇందులో పొందుపరిచి స్వామివారు రచించడం జరిగింది అన్నారు తెలుగు నెలలు అనుసరించుటకు వీలుగా తెలుగు తిథుల తో ఆంగ్ల తేదీల ను పొందుపరచి తయారు చేసిన ఇటువంటి గొప్ప కాలసూచికను అందించడం ప్రజలందరూ హర్షించదగ్గ విశేషం అన్నారు. ఈ కార్యక్రమం లో త్రైత సిద్ధాంత ప్రబోధ సేవా సమితి ఇందూ జ్ఞాన వేదిక జనగామ కమిటీ సభ్యుడు కొన్నే ఉపేందర్, అల్వల రాజు పాల్గొన్నారు.

## అండర్పాస్ బ్రిడ్జి కోసం పోరాటాన్ని ఉధృతం కోసం పూర్తి మద్దతు తెలిపిన ఎస్ ఎఫ్ ఐ జనగామ జిల్లా నాయకులు



తొలిఅడుగు, జనగామ, మార్చి 28 : జనగామ పట్టణంలోని ఇందిరమ్మ కాలనీ వద్ద నిర్మాణం జరుగుతున్న బైపాస్ రోడ్ లో అండర్పాస్ బ్రిడ్జి నిర్మించి ప్రజలు నాదుకోవాలని సిపిఎం ఆధ్వర్యంలో గత 63 రోజులుగా రిలే నిరాహార దీక్షలు కు ఎస్ ఎఫ్ ఐ జనగామ జిల్లా నాయకులు మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమానికి మండల కార్యదర్శి మామిడాల రమేష్ ఆధ్వర్యంలో లో ముఖ్య అతిథిగా పాల్గొన్న జిల్లా ఉపాధ్యక్షులు లవ కుమార్ జిల్లా సహాయ కార్యదర్శి యాకన్న రాథోడ్ పాల్గొని మాట్లాడుతూ అభివృద్ధి పేరుతో రోడ్డు మూసివేసి సుమారు 10,000 మందికి ఉపయోగపడే అండర్ పాస్ బ్రిడ్జి నిర్మాణం చేపట్టకపోవడం సరైన కాదన్నారు ఇప్పటికే అధికారుల దృష్టికి ఈ విషయం తీసుకపోవడంతో పాటు అన్ని రాజకీయ పార్టీల సహకారం కూడా కోరుతూ అదే సందర్భంగా భువనగిరి నియోజకవర్గ పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి గారికి కూడా వినతిపత్రం ఇచ్చి బైపాస్ రోడ్డు నిర్మాణం జరిగే విధంగా కృషి చేయాలని కోరడం జరిగింది అయినప్పటికీ ప్రభుత్వ యంత్రాంగం నుంచి స్పందన లేకపోవడం వలన మూడో విడత మొదటి రెండు ఇందిరమ్మ కాలనీలకు ఎస్ రెడ్డి నగర్ మూడో విడత ఇందిరమ్మ కాలనీ ఎల్లముల సిద్ధంకి చౌదరి పెల్లి పెద్ద రామ చర్ల పోసన్నపేట శ్రీనివాసపురం గుండ్లగూడెం వెళ్లే గ్రామాల ప్రజలకు ఇబ్బందులు జరుగుతాయని చెప్పిన అధికారులు పట్టించుకోకుండా ఉండడం సరి అయింది కాదన్నారు ఈరోజు నుండి దశలవారీగా అన్ని వర్గాల ప్రజల సహకారంతో పోరాటాన్ని ఉధృతం చేయడంతో పాటు బైపాస్ రోడ్డు పనుల నిర్మాణం జరగకుండా అడ్డుకుంటామని హెచ్చరించారు... ఈ కార్యక్రమంలో ఎస్ ఎఫ్ ఐ జిల్లా కమిటీ సభ్యులు ఆర్య,సందీప్, రమేష్ , మానిత్ రాజ్ తదితరులు పాల్గొన్నారు.

## భూ బకాసురుడు గా టేకులపల్లి డీసీసీబీ మాజీ చైర్ పర్సన్

**– ఏజెన్సీలో 80 ఎకరాలకు పైగా ఆక్రమించినట్లు సమాచారం**

**– కొత్తగూడెం ఆర్డీఓకు ఫిర్యాదు చేసిన ఆదివాసీలు**





తొలిఅడుగు, మణుగూరు, మార్చి 28 : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా టేకులపల్లి మండలం గంగారం రెవెన్యూ గ్రామ పరిధిలో భారీ స్థాయిలో ఎల్టీఆర్ కేసు నమోదైనట్లు విశ్వసనీయ సమాచారం. టేకులపల్లి మండలం బేతంపూడి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం మాజీ చైర్మన్ ఏలూరు కోటేశ్వర రావుపై కొన్ని రోజుల క్రితం కొత్తగూడెం ఆర్డీఓ కార్యాలయంలో చింతోని చెల్క గ్రామ పంచాయతీకి చెందిన ఓ గిరిజనుడు సుమారు 80 ఎకరాల వ్యవసాయ భూములను చట్ట విరుద్ధంగా కొనుగోలు చేసి 1/70 చట్టాన్ని ఉల్లంఘించినట్లు ఫిర్యాదు చేశాడు. గతంలో బేతంపూడి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘానికి అధ్యక్షులుగా పని చేసిన ఎలూరి కోటేశ్వర రావు తెలుగుదేశం, కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీలలో కీలక నాయకుడిగా పేరు తెచ్చుకున్నారు. తనకున్న రాజకీయ పలుకుబడితో తన పేరున, తన కుటుంబ సభ్యుల పేర్లమీద భూములు కొనుగోలు చేసి పట్టాలు పొందినట్లు గంగారం రెవెన్యూ గ్రామంలోని ఆదివాసీలు చెబుతున్నారు. అంతేకాకుండా టేకులపల్లి మండల పరిధిలో దశాబ్దాల క్రితం వలస వచ్చిన కొందరు గిరిజనేతరులు 1/70 చట్టాన్ని తుంగలో తొక్కి గిరిజనులకు చెందవలసిన భూములను కొనుగోలు చేసి యదేచ్ఛగా అనుభవిస్తున్నారని, ఈ విషయం తెలిసినప్పటికీ టేకులపల్లి మండల రెవెన్యూ అధికారులు చూసి చూడనట్లు వ్యవహరించడం పలు అనుమానాలకు తావిస్తుందని ఆరోపిస్తున్నారు. గతంలో కూడా టేకులపల్లి మండలంలో పలువురు గిరిజనేతరులపై అనేక ఫిర్యాదులు చేసినప్పటికీ తహశీల్దార్ కార్యాలయం వీటిపై ఎలాంటి చర్యలు తీసుకోలేదని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అంతే కాకుండా కొందరు తమ రాజకీయ పలుకుబడిని ఉపయోగించి గిరిజనులను బినామీలుగా పెట్టి వందల ఎకరాల భూములను తమ స్వాధీనంలోకి తీసుకుంటున్నారని ఆదివాసీ సంఘాల గగ్గోలు పెడుతున్నా అధికారులు పెడచెవిన పెడుతున్నారని ఆదివాసులు మండిపడుతున్నారు. ఇల్లందు శాసన సభ్యులు కోరం కనకయ్య సైతం నియోజక వర్గ పరిధిలో గిరిజనేతరుల భూ ఆక్రమణలపై ప్రత్యేకంగా దృష్టి సారించినట్లు గుసగుసలు వినిపిస్తున్నాయి.

1/70 చట్టం ఏం చెబుతుంది.?

అమాయకులు, నిరక్షరాస్యులు అయిన గిరిజనుల భూములను అన్యాక్రాంతం కాకుండా రక్షించడానికే స్వాతంత్ర్యానికి ముందే చట్టాలు చేయబడ్డాయి. స్వాతంత్ర్యానంతరం కూడా వీటికి కొనసాగింపుగా షెడ్యూలు ప్రాంత భూ బదలాయింపు నిషేధ చట్టం1959 ఎల్.టి.ఆర్. 1/59చట్టం, 1/70 వంటి చట్టాలను తీసుకొచ్చారు. ఈ చట్టం ప్రకారం షెడ్యూలు ప్రాంతాలోని భూమితో సహా ఇతర స్థిర ఆస్తులను గిరిజనులు మాత్రమే పొందటానికి అర్హులు. గిరిజనేతరులు ప్రభుత్వం నిర్ణయించిన షెడ్యూల్డ్ ప్రాంతాలో భూమిని కాని, ఏ స్థిరాస్తిని కొనుగోలు లేదా మరి ఏ ఇతర మార్గాల ద్వారా పొందటానికి వీలులేదు. కాని దానికి వ్యతిరేకంగా షెడ్యూల్డ్ ప్రాంతం లోని గిరిజనుల భూములు అన్యాక్రాంతం అవుతున్నాయి. చర్యలు తీసుకోవాల్సిన రెవెన్యూ యంత్రాంగం గిరిజనేతరులు ఆక్రమణల వైపు కన్నెత్తి చూడడం లేదు. రాజకీయ ఒత్తిడులకు తలొగ్గి గిరిజన చట్టాలను కాలరాస్తున్నారు. షెడ్యూల్ ప్రాంతాల్లో ఎలాంటి కమర్షియల్, పరిశ్రమలు నెలకొల్పడానికి వీలు లేదు. కానీ బలవంతపు భూ సేకరణతో, అన్యాయపు పరిహారాలు అందించి ఇప్పటికే అనేక పరిశ్రమలు, ప్రాజెక్టులు నిర్మిస్తూ గిరిజనులకు తీరని అన్యాయం చేస్తున్నారు. అందుకే ఈ చట్టాన్ని మరింత బలోపేతం చేయడానికి చేసిన సవరణల ప్రకారం షెడ్యూల్డు ప్రాంతాలలో గిరిజనుల నుండి గిరిజనేతరులకు జరిగే బదలాయింపులే కాదు, గిరిజనేతరుల నుండి గిరిజనేతరులకు జరిగే బదలా యింపులు కూడా చెల్లవు. అంతేకాకుండా షెడ్యూల్డు ప్రాంతాలలో భూమి కలిగి ఉన్న గిరిజనేతరులు ఆ భూమిని తాము అక్రమంగా సంపాదించుకోలేదని తామే రుజువు చేసుకోవాలి. అంతవరకు దానిని గిరిజనుల భూమిగానే పరిగణిస్తారు. అంటే రుజువు చేసుకునే బాధ్యత (బర్డెన్ ఆఫ్ ప్రూఫ్) గిరిజనేతరుల మీదనే ఉంటుందన్నది సుస్పష్టం. గిరిజనుల నుండి ఫిర్యాదు లేకుండా కూడా సంబంధిత ప్రభుత్వ అధికారి షెడ్యూల్డు ప్రాంతాలలో భూమి ఉన్న గిరిజనేతరులందరికీ నోటీస్ జారీ చేయవచ్చు. నీ భూమి అక్రమంగా సంపాదించింది కాదని రుజువు చేసుకోవాలని నోటీసు ద్వారా అడగవచ్చు. గిరిజనేతరులు ఇచ్చిన సమాధానం సంతృప్తికరంగా లేకపోతే ఆ భూమిని స్వాధీనం చేసుకొని భూమి లేని గిరిజనులకు ఇవ్వొచ్చని 1/70 చట్టం స్పష్టంగా చెబుతుంది. 1/70 చట్టం నిబంధనలకు విరుద్ధంగా గిరిజనేతరుడు మరొక గిరిజనేతరుని వద్ద భూమి కొనుగోలు చేస్తే ఆ భూమి కొన్న వ్యక్తి దానిని అమ్మిన వ్యక్తి ఇద్దరూ కూడా ఆ భూమిపై హక్కులు కోల్పోతారని 1993లో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం తీర్పు ఇచ్చింది. షెడ్యూల్డు ప్రాంతంలో గల ప్రభుత్వ భూమిని గిరిజనేతరులకు బదలాయించడం చెల్లదని, రాష్ట్ర ప్రభుత్వాన్ని కూడా 1/70 భూ నిబంధనల కింద గిరిజనేతరునిగానే భావించాలని 1997లో సమత మరియు మైనింగ్ కంపెనీకి మధ్య నడిచిన కేసులో సుప్రీంకోర్టు స్పష్టం చేసింది.

## అంగన్ వాడీ సెంటర్‌కు తాళం వేసి నిరసన



తొలిఅడుగు, భద్రాద్రి కొత్తగూడెం, మార్చి 28 : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలూరుపాడు మండలం జూలూరుపాడు కు చెందిన అంగన్వాడి టు మినీసెంటర్లో ఆయా గా వేరే గ్రామానికి చెందిన మహిళను నియమించారని స్థానికులకు అవకాశం ఇవ్వాలంటూ కోయ కాలనీకి చెందిన మహిళలు శుక్రవారం అంగన్వాడీ సెంటర్లో సెక్టార్ మీటింగ్ జరగకుండా అంగన్వాడి సెంటర్ కు తాళం వేశారు స్థానికులకు అవకాశం కల్పించాలంటూ నినాదాలు చేశారు సెక్టర్ మీటింగ్ కోసం వచ్చిన సూపర్వైజర్ అంగన్వాడీ టీచర్లు చేసేదేమీ లేక చెట్టు కింద మీటింగ్ ని ఏర్పాటు చేసుకున్నారు అధికారులు విచారించి స్థానికులకు మాయగాఅవకాశం కల్పించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## రాణించిన బ్యాంకింగ్ షేర్లు.. లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు..

మనగళం, దేశీయ స్టాక్ మార్కెట్లు గురువారం లాభాల్లో ముగిశాయి. ఆటో దిగుమతులపై 25 శాతం టారిఫ్‌లు విధిస్తామని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ప్రకటించడంతో మార్కెట్లు గురువారం ఉదయం నష్టాల్లో మొదలయ్యాయి. బ్యాంకింగ్ రంగంలో కొనుగోళ్లు కనిపించాయి. ఆటో, ఫార్మా, టెలికాం షేర్లు సహా మిగతా అన్నిరంగాల సూచీలు లాభాల్లోనే ట్రేడయ్యాయి. సెన్సెక్స్ ఉదయం 77,087.39 పాయింట్ల వద్ద నష్టాల్లోనే మొదలైంది. ఇంట్రాడేలో 77,082.51 పాయింట్ల కనిష్ఠానికి చేరుకున్న సెన్సెక్స్.. గరిష్ఠంగా 77,747.46 పాయింట్లకు పెరిగింది. చివరలో 317.93 లాభంతో 77,606.43 వద్ద ముగిసింది. ఇక నిఫ్టీ 105.10 పాయింట్లు లాభపడి 23,591.95 వద్ద స్థిరపడింది. బీఎస్ఈ మిడ్‌క్యాప్ ఇండెక్స్ 0.5 శాతం పెరగ్గా.. స్మాల్ క్యాప్ ఇండెక్స్ దాదాపు ఒకశాతం వృద్ధిని నమోదు చేసింది. ట్రంప్ టారిఫ్‌లపై అనిశ్చితి కారణంగా ఫార్మా స్టాక్స్ ఒత్తిడికి గురయ్యాయి. ఆటో ఒకశాతం తగ్గగా.. ఫార్మా 0.4శాతం పతనమైంది. ఇక మిగతా అన్నిరంగాల సూచీలు పెరిగాయి. మీడియా, చమురు, గ్యాస్, రియాల్టీ ఒక్కొక్కటి ఒక శాతం వరకు పెరిగాయి. నిఫ్టీలో హీరో మోటోకార్ప్, బజాజ్ ఫిన్‌సర్వ్, ఇండస్ఇండ్ బ్యాంక్, హెచ్‌డీఎఫ్‌సీ లైఫ్, ఎన్‌టీపీసీ లాభాలను ఆర్జించగా..

# సంపాదకీయం

ట్రంప్ గ్రీన్‌ల్యాండ్ ఆరాటం..

గ్రీన్‌ల్యాండ్‌ను అమెరికా స్వాధీనం చేసుకోవడం తథ్యం అంటూ ట్రంప్ పదే పదే ప్రకటిస్తున్నాడు. రెండోసారి అధికారం చేపట్టగానే ఉక్రెయిన్‌లో యుద్ధాన్ని ఆపాలని, గాజాను తాము స్వాధీనం చేసుకుంటామని, పనామా జలసంధి పైన ఆధిపత్యాన్ని తామే చేపడతామని ప్రకటించాడు. ఆ యా దేశాల, ప్రజల సార్వభౌమాధికారాన్ని బేఖాతరు చేస్తూ ఇలా ఒక దేశాధినేత ప్రకటించడం అన్ని అంతర్జాతీయ న్యాయ సూత్రాలకు విరుద్ధం. ప్రపంచ శాంతికి, సహజీవనానికి భంగకరం. ఐనప్పటికీ వాటిని పట్టించుకోకుండా ట్రంప్ వ్యవహరించడం వెనుక కారణం ఏమిటి? అమెరికా అన్న దేశం ఏర్పడిందే స్థానిక తెగలను నాశనం చేయడం, ఆక్రమించుకోవడం ద్వారా. బలవంతుడిదే రాజ్యం అన్న ఆటవిక న్యాయం అమలు చేయడం సామ్రాజ్యవాదుల స్వభావం. అయితే అమెరికా దానికొక ముసుగు తొడిగింది. దాని పేరే జాతీయ భద్రత. తాజాగా 2020లో జారీ చేసిన ఇంధన చట్టంలో దేశ భద్రతకు అవసరమైన కీలక ఖనిజాల జాబితాను ప్రకటించారు. అంటే ఆ కీలక ఖనిజాలు ఎక్కడున్నా, ఏ దేశంలో ఉన్నా వాటిని స్వాధీనం చేసుకోవడం అనేది జాతీయ భద్రత పేరుతో సమర్ధించుకోడానికి అమెరికా తయారైంది. మనం మామూలుగానైతే మన దేశానికి వెలుపలి నుండి కాని, ఆంతరంగికంగా కాని ప్రమాదం ఎదురైనప్పుడు దానిని భద్రతా సమస్యగా పరిగణిస్తాం. కాని అమెరికా తీరే వేరు. భద్రతా అవసరాల పేరుతో అది ఎప్పుడైనా, ఏ దేశం మీదనైనా దాడి చేయవచ్చు, అక్కడ ఏ సంపదనైనా స్వాధీనం చేసుకోవచ్చు. బైటకు మాత్రం ప్రపంచంలోని ప్రజాస్వామ్యాన్నంతటినీ కాపాడే రక్షకుడిని తానే అన్నట్టు పోజు పెడుతుంది. ఆ పేరుతో కూడా కుట్రలు సాగిస్తుంది.

అమెరికన్ కార్పొరేట్ల పరిశ్రమల ఉత్పత్తులకు కావలసిన 50 రకాల ఖనిజాలను ఆ ఇంధన చట్టంలో పేర్కొన్నారు. వాటిలో కనీసం 12 ఖనిజాలు గ్రీన్‌ల్యాండ్‌లో లభిస్తాయి. రేర్ ఎర్త్స్‌గా పిలిచే ఖనిజాలు టైటానియం, లిథియం వంటివి ఆధునిక పరిశ్రమల్లో ముడి పదార్థాలుగా ఉన్నాయి. ఇవేవీ అమెరికాలో లభించవు. కాబట్టి అవి ఎక్కడ లభిస్తే ఆ దేశాలతో వాణిజ్య ఒప్పందాలు కుదుర్చుకుని వాటిని కొనుగోలు చేయాలి. కాని అమెరికా రూటే వేరు. ఆ దేశాలనే తన నియంత్రణలోకి తెచ్చుకోడానికి, కుదరకపోతే ఆక్రమించుకోడానికి పూనుకుంటుంది. ఇప్పుడు గ్రీన్‌ల్యాండ్, ఉక్రెయిన్‌ల మీద అమెరికా దృష్టి సారించింది ఇందుకే. గ్రీన్‌ల్యాండ్ భూభాగంలో 1.5 శాతం, అంటే 35,000 చదరపు కి.మీ ప్రాంతంలో ఖనిజాల తవ్వకం, అన్వేషణ సాగుతోంది. ఆర్కిటిక్ ధృవ ప్రాంతానికి అతి దగ్గర్లో ఉంది గనుక ఎక్కువ భాగం మంచుతో కప్పబడి వుంటుంది. ధృవ ప్రాంతపు మంచు కరిగిపోవడం అంటే అది పలు ప్రకృతి వైపరీత్యాలకు దారి తీస్తుంది. అందుకే చాలా పరిమితంగానే అక్కడ ఖనిజాల వెలికితీతకు అనుమతులు ఇస్తున్నారు. గతంలో చమురు, సహజవాయువు నిక్షేపాల అన్వేషణకు అనుమతిచ్చినా, 2021 నుండి అటువంటి అనుమతులను నిలుపుచేశారు. భూతల ఉష్ణోగ్రతలు పెరిగిపోయే ప్రమాదం ఉన్నందువల్ల ఆ విధంగా నిర్ణయించారు. ఇప్పటివరకూ చేసిన అన్వేషణలను బట్టి చూస్తే గ్రీన్‌ల్యాండ్‌లో 4.4 ట్రిలియన్ల డాలర్ల విలువైన కీలక ఖనిజాల నిక్షేపాలు ఉన్నట్టు అంచనా తేలింది. అందులో 1.76 ట్రిలియన్ల విలువైన చమురు, సహజవాయువు నిక్షేపాలు ఉన్నాయి. వాటిని వెలికి తీయకుండా నిలుపు చేశారు. గతంలో అమెరికన్ కంపెనీలైన బిపి. షెవ్రాన్, షెల్ తదితర సంస్థలకు ఖనిజాల అన్వేషణకు అనుమతులు ఇచ్చారు. కాని తర్వాత పర్యావరణ రక్షణ ప్రాధాన్యత రీత్యా వాటిని పునరుద్ధరించడం మానివేశారు. ఇప్పటికీ బ్రిటన్‌కు చెందిన నాలుగు కంపెనీల కార్యకలాపాలు కొనసాగుతున్నాయి. వాటి కాల వ్యవధి 2027తో ముగుస్తుంది. తమ ఇంధన అవసరాలను సౌర విద్యుత్తుతో తీర్చుకోడానికి గ్రీన్‌ల్యాండ్ సిద్ధపడుతోంది. ఇదే ట్రంప్ కంటగింపుకు కారణం అయింది. స్వయంగా గుత్త చమురు సంస్థల యజమాని అయిన ట్రంప్ పర్యావరణ లక్ష్యాలను పూర్తిగా వ్యతిరేకిస్తున్నాడు. కాప్ శిఖరాగ్ర సమావేశాన్ని అమెరికా పట్టించుకోలేదు. ప్రపంచంలో ఉన్న సమస్త చమురు నిల్వలనూ తన ఆధీనంలోకి తెచ్చుకోవాలని ఆరాటపడుతున్నాడు. వాస్తవానికి 1955లో అమెరికా గ్రీన్‌ల్యాండ్‌ను 100 మిలియన్ డాలర్లకు కొనేయడానికి బేరం పెట్టింది. ప్రస్తుత విలువ ప్రకారం అది 1.3 బిలియన్ డాలర్లు. అంటే గ్రీన్‌ల్యాండ్ మీద అమెరికన్ గుత్తాధిపతుల కన్ను అప్పటి నుంచీ పడిందన్నమాట. ఇక ఉక్రెయిన్ మీద అమెరికా ప్రేమకు కారణం అక్కడ అమెరికాకు కావలసిన 'కీలక ఖనిజాలు' చాలా పుష్కలంగా ఉండడమే. టైటానియం, యురేనియం, ఇల్మెనైట్ వంటి విలువైన, అరుదైన ఖనిజాల నిల్వలు ఉక్రెయిన్ భూభాగంలో ఉన్నాయి. వీటి విలువ 14.8 ట్రిలియన్ల డాలర్లు ఉంటుందని అంచనా. ఎలక్ట్రిక్ కార్ల బ్యాటరీల తయారీకి ఉపయోగించే గ్రాఫైట్ నిల్వలు అక్కడ 19 మిలియన్ టన్నులు ఉన్నాయి. 1990 వరకూ ఉక్రెయిన్ రష్యాలో అంతర్భాగంగా ఉండేది కనుక ఆ నిక్షేపాల జోలికి పోవడం సాధ్యం కాలేదు. ఆ తర్వాత రష్యాతో సన్నిహిత సంబంధాలు నెలకొల్పుకోడానికి పూనుకున్న ప్రభుత్వాన్ని కూలదోసి జెలెన్‌స్కీని అమెరికా, బ్రిటన్ ముందుకు తెచ్చి నిలబెట్టాయి. సామ్రాజ్యవాద దేశాలకు ఉక్రెయిన్‌లో ఉన్న కీలక ఖనిజసంపద తమను దాటి బైటకు పోనివ్వరాదన్న దుగ్ధ ఉంది. అందుకే రష్యాతో ఘర్షణను ఎగదోశాయి. వీళ్ళు ఈ తగువుల్ని రేగ్గొట్టుతూ వుంటే ఇంకోపక్క చైనా చల్లగా ప్రపంచంలోని రేర్ ఎర్త్స్ ఖనిజాల నిల్వలలో 75 శాతంపై తన పట్టు సంపాదించింది. అమెరికా ఆక్రోశం పెరిగిపోడానికి ఇది మరో కారణం. ఉక్రెయిన్-రష్యా యుద్ధం మరికొంత కాలం కొనసాగితే తాము చైనా కన్నా మరింత వెనుకబడి పోతామన్న భయం పట్టుకుంది. అందుకే యుద్ధాన్ని వెంటనే ఆపుచేయాలని జెలెన్‌స్కీని ట్రంప్ ఆదేశించాడు. యుద్ధాన్ని రెచ్చగొట్టడమైతే చేయగలిగారు కాని విరమింపజేయాలంటే అదంత తేలికైన వ్యవహారం కాదు కదా. ఎలాగో ఒకలా ఈ యుద్ధాన్ని త్వరగా ముగించి, ఆ తర్వాత ఉక్రెయిన్‌లోని ఖనిజ సంపదను చేజిక్కించుకోవాలని అమెరికా తొందరపడుతోంది. మరోపక్క బ్రిటన్, జర్మనీ తదితర దేశాలు తమ పొరుగునే ఉన్న ఉక్రెయిన్ నుండి ప్రయోజనాలు వస్తే గిస్తే తమకే ముందు దక్కాలన్న తాపత్రయంలో ఉన్నాయి. ఇంకో పక్క గ్రీన్ ల్యాండ్ జోలికి అమెరికా గనుక వస్తే "అది నాటో కూటమిలో సభ్యులైన దేశాల నడుమ యుద్ధానికి దారి తీస్తుంది" అంటూ డెన్మార్క్ పార్లమెంటు ప్రతినిధి ప్రకటించారు. అంటే యూరోపియన్ సామ్రాజ్యవాద, సంపన్న దేశాలు అమెరికా ఏకపక్ష వైఖరికి తలొగ్గడానికి సిద్ధంగా లేవని కనపడుతోంది. ఈ మొత్తం వ్యవహారంలో అమెరికా గనుక పైచేయి సాధిస్తే అది మొత్తం మానవాళి మనుగడనే ప్రమాదంలో పడవేస్తుంది. పర్యావరణానికి దిద్దుకోలేనంత హాని జరుగుతుంది. ఒకవేళ యూరప్ లోని అమెరికా మిత్రులు అమెరికా యత్నాలను అడ్డుకుంటే అది సామ్రాజ్యవాద దేశాల నడుమ ఘర్షణలను తీవ్రతరం చేస్తుంది. మొత్తం మీద ఈ వ్యవహారాన్ని ప్రపంచం యావత్తూ శ్రద్ధగా పరిశీలిస్తోంది.

## మైనార్టీ రిజర్వేషన్లు కల్పించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కుతుంది

తొలిఅడుగు, గజ్వేల్, మార్చి 28 : ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ పథకాల అమలులో ప్రాధాన్యత కల్పిస్తున్నాం సమాజంలో అట్టడుగుల నిలిచిన మైనార్టీల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి పని చేస్తుందని డిసిసి అధ్యక్షులు, గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూ%శీ%కుంట నర్సారెడ్డి పేర్కొన్నారు. గజ్వేల్ లో శుక్రవారం సాయంత్రం నిర్వహించిన ఇఫ్తార్ విందుకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. మైనార్టీల అభ్యున్నతి అంటే భవన నిర్మాణాలు, షాపింగ్ కాంప్లెక్స్ లు కాదని, ఆర్థికంగా వెనుకబడిన వారిని గుర్తించి తీర్చిదిద్దడంతోనే న్యాయం జరుగుతుందని స్పష్టం చేశారు. ప్రభుత్వం కుల గణన చేపట్టి మైనార్టీల అభ్యున్నతికి ప్రాధాన్యత ఇవ్వగా, రిజర్వేషన్లు, ఉద్యోగాలు, విద్య, సంక్షేమ పథకాల అమలులో అవకాశం కల్పించే%శీ%దుకు కుల గణన ఎంతో తోడ్పడిందని తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో జరిగిన అన్యాయాన్ని తమ హయాంలో జరగనివ్వమని, మైనార్టీ డిక్లరేషన్ లో భాగంగా మైనార్టీ సబ్ ప్లాన్ అమలు చేసే అవకాశం ప్రభుత్వ పరిశీలనలో ఉందని చెప్పారు. దేశంలో అన్ని మతాలు, కులాలతోపాటు మైనార్టీల రక్షణ కాంగ్రెస్ తోనే సాధ్యపడుతుందని అన్నారు. మైనార్టీల



ఆర్థిక ఉద్ధరణ, సాధికారత లక్ష్యంగా ప్రభుత్వ పథకాల అమలులో ప్రాధాన్యత ఇస్తామని పేర్కొన్నారు. ముఖ్యంగా గజ్వేల్ మైనార్టీలు ఏ సమస్య ఉన్న తనను నేరుగా సంప్రదించవచ్చని వివరించారు.

# క్రైస్తవులపై దాడులు అరికట్టాలి

- పాస్టర్ ప్రవీణ్ మృతి పై విచారణ సమగ్రంగా నిర్వహించాలి
- బూర్గంపహాడ్ లో నిరసన ప్రదర్శన శాంతి ర్యాలీ

తొలిఅడుగు, క్రైస్తవులపై జరుగుతున్న దాడులను అరికట్టా లని, పాస్టర్ ప్రవీణ్ పగడాల హత్యకు కార కులైన వారిని శిక్షించాలని డిమాండ్ చేస్తూ ఆల్ పాస్టర్స్ అసోసియేషన్ బూర్గం పహాడ్ మండల కమిటీ ఆధ్వ ర్యంలో శుక్రవారం మండల కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్లో నిరసన కార్యక్ర మం చేపట్టారు. అదేవిధంగా అంబేద్కర్ సెంటర్ నుంచి పోలీస్ స్టేషన్ వరకు శాం తి ర్యాలీ నిర్వహించారు. క్రైస్తవుల ఐక్యత వర్ధి ల్లాలి... క్రైస్తవుల పై దాడులు అరికట్టాలి అం టూ నినాదాలు చేశారు.. వినత పత్రాన్ని స్థానిక పోలీస్ స్టేషన్ లో స్టేషన్ ఇన్చార్జికి అందజేశారు. ఈ సందర్భంగా అసోసియేషన్ నాయకులు మా ట్లాడుతూ గత మూడు రోజుల క్రితం రాజమం డ్రిలో ప్రవీణ్ ప్రగడాలపై గుర్తుతెలియని దుండ గులు దాడి చేసి ప్రమాదంగా చి త్రీకరించడం దా రుణమన్నారు. దాడికి పాల్పడి వారిని పట్టు కుని కఠినంగా శిక్షించాలని,



ఇలాంటి సంఘట నలు పునరావృతంగా కాకుండా ప్రభుత్వాలు తగు చర్యలు చేపట్టాలని వారు డిమాండ్ చేశా రు. ఈకార్యక్రమంలో ఆల్ పాస్టర్స్ అసోసియే షన్ నాయకులు మెండి భాస్కర్, డి శ్రీను,తాటి మహేష్, డి పెద్దారావు,వి.ఆశీర్వాదం,శెట్టి జాన్సన్,జాన్ మార్క్,జాన్సన్,పాల్ అభిషేక్,ప్రసన్న కుమార్, ఆదినారాయణ,నవీన్, ఆమోస్, వేణు కుమార్, విశ్వాసరావు తదితరులు పాల్గొన్నారు.

## పెరిగిపోతున్న ప్లాస్టిక్ వాడకం- గ్రామంలో ఫుట్పాత్రులు డ్రైనేజీలు ఆక్రమణలు...

తొలిఅడుగు, : ఇండస్ట్రియల్ క్యారిడార్ అయినటువంటి సారపాక గ్రామంలో రోడ్డుకి ఇరువైపులా ఫుట్పాత్తులు, డ్రైనేజీలు యదేచగా ఆక్రమణలు కొనసాగుతున్న పరిస్థితి.... స్వచ్ఛంద సంస్థలు ప్లాస్టిక్ వాడకం వద్దు అని మొత్తుకుంటున్న వెచ్చలవిడిగా గ్రామంలో ప్లాస్టిక్ వాడకం కొనసాగుతున్న పరిస్థితి.... ప్రతిరోజు గ్రామంలో సేకరించే చెత్తలో 75% శాతం ప్లాస్టిక్ ఏ దర్శనమిస్తుంది దీన్నిబట్టి గ్రామంలో ప్లాస్టిక్ వాడకం ఎంతగా జరుగుతుందో అర్థం చేసుకోవచ్చు... శ్రీ సీతారాములవారి కళ్యాణం మరికొద్ది రోజుల్లో జరుగునున్న నేపథ్యంలో ఇకనైనా ప్లాస్టిక్కు అరికట్టాలని అతి తక్కువ మైక్రాన్ కలిగిన ప్లాస్టిక్ వాడకం ప్రజలకు అనారోగ్యాన్ని కలిగించే అవకాశం ఉన్నందున వెంటనే దుకాణదారుల వద్ద ఉన్నటువంటి ప్లాస్టిక్ కవర్లను స్వాధీనం చేసుకోవాలని పలువురు కోరుతున్నారు... రోడ్డుకి ఇరువైపులా దుకాణదారులు ఆక్రములు చేస్తూ ఫుట్పాత్తులు, డ్రైనేజీలు ఆక్రమణ చేస్తున్న పరిస్థితి అరికట్టకపోతే ప్రమాదాలు మరిన్ని జరిగే అవకాశాలు ఉన్నాయి.... ఇకనైనా గ్రామం పంచాయతి అధికారులు తక్షణమే చర్యలు తీసుకొని ఈ రెండు అంశాలపై దృష్టి సారించాలని పలువురు కోరుతున్నారు





# ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలి

- పిఆర్టియూ మండల అధ్యక్షులు ఎస్ శంకర్

తొలిఅడుగు, : రాష్ట్ర ప్రభుత్వం ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలని పిఆర్టియూ మండల అధ్యక్షులు ఎస్ శంకర్ అన్నారు. శుక్రవారం పిఆర్టి యూటిఎస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా శాఖ ఇచ్చిన పిలుపులో పిఆర్టియూ మండల ఉపాధ్యాయులు తహసీల్దార్ను కలిసి వినతి పత్రం అందించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయుల పెండింగ్ జీపీఎఫ్, టిఎస్ ఎల్, ఎస్ఎల్ బిల్లులను విడుదల చేయాలని, డిఏ, పిఆర్సి ప్రకటించాలన్నారు. అదే విధంగా పొదిలి సత్యనారాయణ కుటుంబాన్ని ఆదుకోవాలని తెలిపారు. అనంతరం నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో పిఆర్టియూ రాష్ట్ర మహిళా కార్యదర్శి కే పద్మ, రాష్ట్ర ఉపాధ్యక్షులు టి బాబురావు, వైప్రకాష్, జిల్లా ఉపాధ్యక్షులు టీ ఈశ్వర్, బి రామారావు, మండల మహిళా ఉపాధ్యక్షులు డి పద్మ, కోశాధికారి బి రమేష్, ఎల్ఎఫ్ఎల్ హెచ్ఎం టి కిషన్రావు, వీరేశం, పిఆర్టియూ మండల ప్రధాన కార్యదర్శి ఎస్ జగన్ పాల్గొన్నారు.



## ఇసుక క్వారీలో ఆధిపత్య పోరు

- కలిసి ఉన్న గ్రామాలను రెండుగా చీలుస్తున్న ఇసుక కాంట్రాక్టర్లు.
- కొమ్ముగూడెం, పద్మగూడెం సొసైటీలో అల్లర్లకు కారణం ఆధిపత్యం.
- చిన్నరాయి గూడెం సొసైటీలో అల్లర్లకు కారణం శ్రీకర్.
- ఇంత జరిగినా అధికారుల పర్యవేక్షణ శూన్యం.



తొలిఅడుగు, మణుగూరు, మర్చి 27 : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, మణుగూరు మండల కేంద్రంలో పద్మ గూడెం ఇసుక సొసైటీలలో రెండు గ్రూపులుగా విడిపోయి పోలీస్ స్టేషన్లో ఒకరిపై ఒకరు ఫిర్యాదులు చేసుకోవడం జరిగింది. మిషనరీస్ తీసుకొచ్చి భూమి పూజ చేస్తుండగా సొసైటీ సభ్యుల్లో కొంతమంది వచ్చి మాకు చెప్పకుండా మీరు ఎలా భూమి పూజ చేస్తారని ఒకరిపై ఒకరు మాటల యుద్ధం చేసుకున్నారు. ఈ గొడవలు అన్నిటికీ కారణం ఒక వ్యక్తి వెనుక ఉండి మొత్తం నడిపిస్తున్నాడని మూడు నెలల క్రితం కొమ్ముగూడెం ఇసుక క్వారీలో ఎటువంటి అనుమతులు లేకుండా సొసైటీ కమిటీ సభ్యులు, కొంతమంది మద్దతుతో వేల క్యూబిక్ మీటర్స్ ఇసుక డంపింగ్ చేయడం జరిగింది. ఇంత జరిగినా సొసైటీ గ్రూపు సభ్యులు ఆ రోజు నుంచి ఈరోజు వరకు ఒక్కరూ మాట్లాడలేదు కారణం ఈ ఇసుక క్వారీ మొత్తం ఒక వ్యక్తి కను సన్నుల్లోనే ఉంది. సొసైటీలోని కమిటీని మార్చి పద్మ గూడెం ర్యాంపును కూడా స్వాధీనం చేసుకొనుటకు తనకు మద్దతు ఇస్తున్న వారితో కలెక్టర్ ఆఫీసులో అనేక ఫిర్యాదులు చేశాడు. పద్మగూడెం ర్యాంపు కూడా ఆయనకు ఇవ్వలని ఇలా చేస్తున్నాడు అని ఒక వర్గం వాదన. ఇదిలా ఉంటే మరో వర్గం పాత కమిటీ కాల పరిమితి పూర్తయిందనే కొత్త కమిటీని ఎన్నుకొని ఇసుక ర్యాంపు మొదలు పెట్టాలని డి సి ఓ ఆఫీసులో ఫిర్యాదు చేయగా వారు నూతన కమిటీని ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు ఈలోగా పాత కమిటీ మాకు తెలవకుండా పనులు మొదలుపెట్టడం జరిగింది అందుకే మేము వచ్చి అడ్డుకున్నాము అంటున్నారు.

- చిన్నరాయి గూడెం ఇసుక క్వారీలో కూడా ఇదే తంతు

చిన్నరాయి గూడెం ఇసుక క్వారీలో కూడా కొంతమందిని తన ఆధీనంలో ఉంచుకొని శ్రీకర్ అనే ఇసుక కాంట్రాక్టర్ రెండు వర్గాలుగా విభజించి తనకున్న మద్దతుదారులతో ఇసుక మాఫియా చేస్తున్నాడని రెండు రోజుల క్రితం 100 మంది సొసైటీ సభ్యులు కలెక్టర్ ఆఫీసు ముందు ధర్నా చేశారు. ఇలాంటి కాంట్రాక్టర్ల వల్ల పచ్చగా ఉన్నటువంటి గ్రామాలు అల్లర్లతో అట్టుడుకుతుంది కలిసికట్టుగా సమిష్టి నిర్ణయాలతో లాభపడాల్సిన ఆదివాసి గిరిజనులు వారికి వారే శత్రువులు అవుతున్నారు సంబంధిత సొసైటీలలో గిరిజనేతరులు కూడా ఉపాధి పొందటమే కాక వాళ్ళ పెత్తనం కూడా ఎక్కువైంది ఇంత జరుగుతున్నా సంబంధిత అధికారులు ఎటువంటి పర్యవేక్షణ చేయకుండా మీకు సొసైటీలు ఏర్పాటు చేశాము మీచావు మీరు చావండి అన్నట్టు వ్యవహరిస్తున్నారు దీనిపై తక్షణమే చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ని కొమ్ముగూడెం పద్మ గూడెం చిన్న రాయి గూడెం సొసైటీ సభ్యులు కోరుతున్నారు.

## బార్ అసోసియేషన్ నూతన అధ్యక్షుడిగా సీనియర్ న్యాయవాది అండేకార్ యాదిలాల్ :



తొలిఅడుగు, కల్వకుర్తి నియోజకవర్గం (అమనగల్ ) మార్చ్ 28 : అమనగల్ మున్సిపాలిటీలో కోర్ట్ భార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నూతన అధ్యక్షుడు గా యాదిలాల్ ఏక గ్రీవంగా ఎన్నికయ్యారు. సీనియర్ న్యాయవాది, మాజీ అధ్యక్షుడు లక్ష్మణ శర్మ పర్యవేక్షణలో ఆమనగల్లు కోర్టు ఆవరణలో శుక్రవారం న్యాయ వాదులు సమావేశమై బార్ అసోసియేషన్ నూతన కమిటీ ని ఎన్నుకున్నారు. అధ్యక్షునిగా ఆవ నగల్లు మండలం కోనాపూర్ గ్రామానికిచెందిన అండేకార్ యాదిలాల్, ఉపాధ్యక్షులుగా ఏ.రామకృష్ణ, ప్రధాన కార్యదర్శిగా దుడు ఆంజనేయులు యాదవ్, సంయుక్త కార్యదర్శి ఎం.విజయ్కుమార్, కోశాధికారిగా కొప్పు కృష్ణ, లైబ్రేరియన్ గా వస్పుల మల్లేశ్ లు ఎన్నికయ్యారు. నూతన బార్ అసోసియేషన్ కమిటీకి ఎన్నిక పత్రాన్ని అందజేసి బార్ అసోసియేషన్ సభ్యులు సత్కరించి అభినందించారు. న్యాయవాదుల సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని యాదిలాల్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆమనగల్లు బార్ అసోసియేషన్ సభ్యులు లక్ష్మణశర్మ, జగన్, మల్లే గౌడ్, సుధాకర్ రెడ్డివక్క ఫ్లయ్య, వెంకట్ గౌడ్, మల్లేశ్, శ్రీను, మురళీ, తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పలాభిషేకం

- గోరు బోలి (లంబాడా) భాషకు గౌరవం
- తెలంగాణ అసెంబ్లీ చరిత్రాత్మక నిర్ణయం



తొలిఅడుగు, కల్వకుర్తి, (ఆమనగల్ ), మార్చి 28 : ఆమనగల్ మున్సిపాలిటీలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేయడం జరిగింది. తెలంగాణ ప్రభుత్వం గోరు బోలి (లంబాడా) భాషను భారత రాజ్యాంగంలోని 8వ షెడ్యూల్లో చేర్చేందుకు ఏకగ్రీవ తీర్మానం చేసి కేంద్రానికి పంపిన సందర్భంగా, ఆదివాసీ కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు కృష్ణ నాయక్ ఆధ్వర్యంలో ఆమానగల్ పట్టణంలో గౌరవ ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేస్తారు. ఇది లంబాడా భాషాభిమానులకు గొప్ప గర్వకారణం. ఈ చారిత్రక నిర్ణయాన్ని స్వాగతిస్తూ, భాషా హక్కుల సాధన కోసం తెలంగాణ ప్రభుత్వం తీసుకున్న ముందడుగు ప్రశంసనీయం లంబాడీల భాష సంస్కృతి సాంప్రదాయాలను కాపాడాలని లంబాడి హక్కుల పోరాట సమితి జాతీయ కమిటీ మరియు రాష్ట్ర కమిటీ ఎన్నో రోజులుగా పోరాటం చేస్తూనే ఉన్నది లంబాడీల భాష గోర్ బోలిని భారత రాజ్యాంగంలోని 8 వ షెడ్యూల్లో చేర్చాలని డిమాండ్ చేస్తూ ఈ ఉద్యమాన్ని నడిపిస్తూ ఉన్నది గోర్ బోలి భాషను 8వ షెడ్యూల్ చేర్చడం వల్ల బంజారా భాష గోర్ బోలి, వారి పండుగలు, సంస్కృతి, ఆటలు పాటలు, తీజ్ లాంటి వేడుకలు లంబాడీల చరిత్రలు లిఖించబడుతాయి ,వీడియో రూపంలో, ఆడియో రూపంలో వారి చరిత్రను సంస్కృతిని రక్షించుకోవడంతోపాటు కనుమరుగు కాకుండా కాపాడే అవసరం ఉంటది కావున భారత రాజ్యాంగంలో8వ షెడ్యూల్లో లంబాడీ భాషా చేర్చాలి అంటే 15 రాష్ట్రాలు అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్ర ప్రభుత్వానికి సిఫార్సు చేస్తే కేంద్ర ప్రభుత్వం పార్లమెంటులో వన్ బై థర్డ్ మెజార్టీతో పార్లమెంట్లో అమోదం చేస్తే రాబోయే రోజుల్లో లంబాడీల చరిత్ర పాఠ్యపుస్తకాలు,వెలువడుతాయి లంబాడీల తండాలలో ప్రత్యేకంగా బంజారా భాష పాఠశాలను బోధిస్తారు, యూనివర్సిటీలలో ఒక డిపార్ట్మెంట్ ఏర్పాటు చేసి ఈ డిపార్ట్మెంట్లో పీహెచ్డీలు చేసుకోవడానికి వీలుంటుంది, ప్రతి కళాశాలలో సంస్కృతం ఒక సబ్జెక్టు ఉన్నట్టుగా బంజారా భాష కూడా ఒక సబ్జెక్టుగా ఏర్పాటు అవుతున్నది, భారతదేశంలోనే హిందీ తర్వాత అంత పెద్ద ఎత్తున మాట్లాడే బంజారా భాష గోర్ బోలి భాష ఉన్నది, ఈరోజు రాష్ట్ర ప్రభుత్వం భారత రాజ్యాంగంలో 8వ షెడ్యూల్లో బంజారా భాష గోర్ బోలిని చేర్చడం కోసం అసెంబ్లీలో తీర్మానం చేసినందుకు రాష్ట్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు. ఈకార్యక్రమంలో మండల అధ్యక్షుడు జగన్,పట్టణ అధ్యక్షుడు వసపుల మనయ్య,ఆదివాసీ కాంగ్రెస్ జిల్లా నాయకులు రాగ్య నాయక్,శ్రీను నాయక్, అలీం,నాసర్, మహేశ్,మండల నాయకులు భాస్కర్ నాయక్,రాజేందర్ నాయక్,మల్లేష్ నాయక్, గోపాల్ నాయక్,సురేష్ నాయక్, ఎంగిలి ప్రసాద్,రవి నాయక్,హరియా నాయక్,శంకర్ నాయక్,బాల్య నాయక్, తదితరులు పాల్గొన్నారు.

## 4వ కియో నేషనల్ కరాటే ఛాంపియన్షిప్ గచ్చిబౌలీ ఇండోర్ స్టేడియంలో ఘనంగా ప్రారంభమైంది.





తొలిఅడుగు, జనగామ, మార్చి 28 : జపాన్ కరాటే అసోసియేషన్ ఇండియా 4వ కియో నేషనల్ కరాటే ఛాంపియన్షిప్ గచ్చిబౌలి ఇండోర్ స్టేడియం 4వ కియో నేషనల్ కరాటే ఛాంపియన్షిప్ గచ్చిబౌలీ ఇండోర్ స్టేడియంలో ఘనంగా ప్రారంభమైంది. ఈ ప్రతిష్టాత్మక పోటీలో దేశంలోని 23 రాష్ట్రల నుండి వచ్చిన కరాటే క్రీడాకారులు తమ ప్రతిభను ప్రదర్శిస్తున్నారు. ఈ పోటీలో పాల్గొనడం గర్వకారణమని, తన శిష్యులు ఠాకూరు భగవాన్ సింగ్, ఎర్రబెల్లి. బాబు, ,వై విక్రాంత్ అంకితభావంతో పోటీపడటం ఆనందాన్ని కలిగిస్తోందని తెలంగాణ చీఫ్ ఎక్సమినేర్ షిహాన్ రాపోల్ సుదర్శన్ తెలిపారు. "శ్రమ, పట్టుదల, సమర్పణే విజయం సాధించడానికి మార్గదర్శకాలు. మా విద్యార్థులు నిరంతర సాధనతో విజయ శిఖరాలను అధిరోహించాలి" అని ఆయన అన్నారు. పోటీలో విజేతలుగా నిలిచే క్రీడాకారులకు అభినందనలు తెలియజేస్తూ డిస్ట్రిక్ట్ సెక్రటరీ కొయ్యడ రవి ని టి యస్ కె డి ఏ ప్రెసిడెంట్ మహేష్ కుమార్ గౌడ్ జనగామ జిల్లా సెక్రటరీ ని అభినయించి, కరాటే క్రీడాభివృద్ధికి మరింత తోడ్పాటునిస్తామని నిర్వాహకులు పేర్కొన్నారు.

## త్రైత శకం 47 యుగాది తెలుగు క్యాలెండర్ ఆవిష్కరణ



తొలిఅడుగు, జనగామ, మార్చి 28 : జనగామ జిల్లా :- శ్రీశ్రీశ్రీ ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరుల స్వామి వారి ఆశిస్సులతో త్రైత సిద్ధాంతం వారి ఆధ్వర్యంలో వెలువడ్డ యుగాది క్యాలెండర్ ను జనగామ జిల్లా కేంద్రంలో బి ఆర్ ఎస్ డా "ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి ఆవిష్కరించారు. సంవత్సరం మొదలు యుగాది నుండే మొదలు అవుతుంది అని యుగాది నుండే మొదలు అయ్యే శ్రీ విశ్వావాసు నామ సంవత్సరం తెలుగు క్యాలెండర్ ను ప్రతి యొక్కరు ఇంటిలో వుంచుకోవాలి అని కోరారు. ఈ కాలసూచికలో ఇంకా చాలా విశేషాల్లో భాగంగా దేవాలయం సంప్రదాయాల్లో ఆత్మజ్ఞానం, తెలుగు పండుగల విశిష్టత, మరియు తెలుగు నెలల విశిష్టత, త్రైత సిద్ధాంత భగవద్గీత శ్లోకముల సారముతో పాటు ప్రతి సమస్యకు పరిష్కార మార్గాలు ఉన్న భగవద్గీత యొక్క సారాంశం ఇందులో పొందుపరిచి స్వామివారు రచించడం జరిగింది అన్నారులి తెలుగు నెలలు అనుసరించుటకు వీలుగా తెలుగు తిథుల తో ఆంగ్ల తేదీల ను పొందుపరచి తయారు చేసిన ఇటువంటి గొప్ప కాలసూచికను అందించడం ప్రజలందరూ హర్షించదగ్గ విశేషం అన్నారు. .. ఈ కార్యక్రమం లో త్రైత సిద్ధాంత ప్రబోధ సేవా సమితి ఇందూ జ్ఞాన వేదిక జనగామ కమిటీ సభ్యులు ఉపేందర్ మరియు మాజీ కౌన్సిలర్లు నాగరాజు, దయాకర్, సమ్మద్, టౌన్ యూత్ ప్రసిడెంట్ ఊళ్లేంగుల సందీప్, మండల యూత్ ప్రసిడెంట్ దేవునూరు సతీష్ ముస్లిం పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# షుగర్, కొలెస్ట్రాల్‌కు చెక్ పెట్టే బెండకాయలు.. ఇంకా ఎన్నో పోషకాలు..!



తొలిఅడుగు, **ఆరోగ్యం** : బెండకాయలు మనకు ఏడాది పొడవునా అన్ని సీజన్లలోనూ అందుబాటులో ఉంటాయి. బెండకాయల్లో మ్యూకస్ వంటి జిగురు పదార్థం ఉంటుంది. కనుక కొందరు ఈ కాయలను తినేందుకు ఇష్టపడరు. బెండకాయలతో వేపుడు, పులుసు తయారు చేసి తినవచ్చు. కొందరు టమాటాలు వేసి కూడా వండి తింటుంటారు. బెండకాయలను తినడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయి. ముఖ్యంగా వీటిల్లో ఫైబర్ అధికంగా ఉంటుంది. ఇది అసిడిటీ సమస్యను తగ్గిస్తుంది. బెండకాయల్లో విటమిన్ సి కూడా ఎక్కువగానే ఉంటుంది. ఇది గ్యాస్ సమస్యలను తగ్గిస్తుంది. బెండకాయల్లో డైయురెటిక్ లక్షణాలు ఉంటాయి. అందువల్ల ఈ కాయలను తింటే మూత్రాశయ ఇన్‌ఫెక్షన్లు తగ్గుతాయి. మూత్రం ధారాళంగా వస్తుంది. మూత్రం సాఫీగా జారీ అవుతుంది.

షుగర్, కొలెస్ట్రాల్‌కు చెక్..

బెండకాయలను నీటిలో వేసి మరిగించి తాగుతుంటే జ్వరం తగ్గుతుంది. శరీరంలోని వేడి పోతుంది. చల్లగా మారుతుంది. వేసవి తాపం నుంచి ఉపశమనం లభిస్తుంది. డీహైడ్రేషన్ బారిన పడకుండా ఉంటారు. డయాబెటిస్ ఉన్నవారు బెండకాయల నీళ్లను తాగుతుంటే ఎంతో మేలు జరుగుతుంది. దీని వల్ల షుగర్ లెవల్స్ తగ్గుతాయి. బెండకాయలను కట్ చేసి ఒక గ్లాస్ నీటిలో వేసి రాత్రంతా ఆ కాయలను నీటిలో అలాగే ఉంచాలి. మరుసటి రోజు ఉదయం పరగడుపునే ఆ నీళ్లను తాగాలి. ఇలా రోజూ తాగితే షుగర్‌ను అదుపులో ఉంచుకోవచ్చు. దీని వల్ల కొలెస్ట్రాల్ స్థాయిలు కూడా తగ్గుతాయి. రక్తనాళాల్లో ఉండే అడ్డంకులు తొలగిపోతాయి. గుండె ఆరోగ్యంగా ఉంటుంది. హార్ట్ ఎటాక్ రాకుండా నివారించవచ్చు.

పోషకాలు అధికం..

బెండకాయల్లో విటమిన్లు ఎ, సి, బి అధికంగా ఉంటాయి. ఈ కాయల్లో అధికంగా ఉండే అయోడిన్ థైరాయిడ్ ఉన్నవారికి మేలు చేస్తుంది. థైరాయిడ్ గ్రంథి పనితీరు మెరుగు పడుతుంది. బెండకాయలను కొందరు ఎండబెట్టి కూడా వాడుతుంటారు. ఒక బెండకాయలో 90 శాతం మేర నీరు ఉంటుంది. 6.4 శాతం పిండి పదార్థాలు, 1.9 శాతం ప్రోటీన్లు, 0.2 శాతం కొవ్వులు, 1.2 శాతం ఫైబర్, 0.7 శాతం మినరల్స్ ఉంటాయి. 100 గ్రాముల బెండకాయలను తింటే 33 క్యాలరీల శక్తి లభిస్తుంది. 66 మిల్లీగ్రాముల క్యాల్షియం, 56 మిల్లీగ్రాముల ఫాస్ఫరస్, 0.3 మిల్లీగ్రాముల ఐరన్, 52 మైక్రోగ్రాముల కెరాటిన్ అలాగే స్వల్ప మోతాదులో థయామిన్, రైబో ఫ్లేవిన్, నియాసిన్, ఫోలిక్ యాసిడ్, విటమిన్ సి, మెగ్నిషియం, సోడియం, పొటాషియం, కాపర్, మాంగనీస్, జింక్ లభిస్తాయి. కనుక బెండకాయలను పోషకాలకు గనిగా చెప్పవచ్చు. ఈ కాయలను తినడం మిస్ చేశారంటే అనేక పోషకాలను కోల్పోయినట్లే.

ఎముకలకు బలం..

బెండకాయల్లో ఉండే క్యాల్షియం ఎముకలను బలంగా మారుస్తుంది. ఎముకలు ఆరోగ్యంగా ఉంటాయి. విరిగిన ఎముకలు అతుక్కుంటున్న వారు నాన్ వెజ్ తినలేకపోతే బెండకాయలను తినాలి. దీంతో క్యాల్షియం సమృద్ధిగా లభించి ఎముకలు త్వరగా నిర్మాణమవుతాయి. బెండకాయల్లో ఉండే విటమిన్ ఎ కంటి చూపును మెరుగు పరుస్తుంది. వీటిల్లో ఉండే విటమిన్ సి రోగ నిరోధక శక్తిని పెంచుతుంది. గర్భంతో ఉన్న మహిళలు బెండకాయలను తింటే ఫోలిక్ యాసిడ్ సమృద్ధిగా లభిస్తుంది. ఇది శిశువు ఎదుగుదలకు తోడ్పడుతుంది. బెండకాయల్లో ఉండే ఐరన్ రక్తహీనతను తగ్గిస్తుంది.

## మీరు జుట్టుకు ఏ హెయిర్ ఆయిల్‌ను వాడుతున్నారు..? జుట్టు స్థితిని బట్టి ఎలాంటి ఆయిల్‌ను వాడితే మంచిది..?



తొలిఅడుగు, ఆరోగ్యం : శిరోజాల సంరక్షణకు ప్రస్తుతం అందరూ ప్రాధాన్యతను ఇస్తున్నారు. స్త్రీలే కాదు పురుషులు కూడా తమ కురులను అందంగా మార్చుకుంటున్నారు. అయితే అన్నీ బాగానే పాటిస్తుంటారు కానీ హెయిర్ ఆయిల్ విషయంలోనే సరైన జాగ్రత్తలు తీసుకోరు. దీంతో జుట్టు సమస్యలను ఎదుర్కొంటూ ఉంటారు. అలాగే ఈ ఆయిల్ వల్ల చర్మం కూడా జిడ్డుగా మారుతుంది. ఇక కొందరు ఎప్పుడు పడితే అప్పుడే హెయిర్ ఆయిల్‌ను అప్లై చేస్తుంటారు. కానీ హెయిర్ ఆయిల్ విషయంలోనూ జాగ్రత్తలను పాటించాలి. అప్పుడే శిరోజాలు ఆరోగ్యంగా ఉంటాయి. మన జుట్టుకు అన్ని ఆయిల్స్ సరిపోవు. ఎలాంటి హెయిర్ ఆయిల్ ఎవరికి మేలు చేస్తుంది.. అన్న వివరాలను తెలుసుకుని అప్పుడు ఆయిల్‌ను ఉపయోగించాలి. దీంతో మంచి ఫలితాలు రాబట్టవచ్చని బ్యూటిషియన్లు చెబుతున్నారు. ఇక ఎలాంటి ఆయిల్‌ను జుట్టుకు వాడితే ఏం జరుగుతుందో ఇప్పుడు తెలుసుకుందాం.

కొబ్బరినూనె..

సాధారణంగా కొబ్బరినూనెను అధిక శాతం మంది జుట్టుకు వాడుతుంటారు. ఇది జుట్టు కుదుళ్ల లోపలికి కూడా వెళ్లగలదు. దీంతో శిరోజాలకు పోషణ లభిస్తుంది. కొబ్బరినూనెలో యాంటీ బ్యాక్టీరియల్, యాంటీ వైరల్, యాంటీ ఫంగల్ గుణాలు ఉంటాయి. దీని వల్ల తలలో ఉండే ఇన్‌ఫెక్షన్లు కూడా తగ్గుతాయి. ఇన్‌ఫెక్షన్ కారణంగా చుండ్రు సమస్యతో బాధపడేవారు కొబ్బరినూనెను వాడితే మంచి ఫలితం ఉంటుంది. ఈ నూనెలో మన జుట్టుకు అవసరం అయ్యే ఎసెన్షియల్ ఫ్యాటీ యాసిడ్లు ఉంటాయి. అలాగే విటమిన్లు ఇ, కెలతోపాటు ఐరన్ కూడా లభిస్తుంది. ఇవన్నీ జుట్టుకు పోషణను అందిస్తాయి. కొబ్బరినూనెను జుట్టుకు వాడుతుంటే శిరోజాలు సుతి మెత్తగా మారుతాయి. శిరోజాల ఎదుగుదలకు కొబ్బరినూనె ఎంతో సహాయం చేస్తుంది.

జొజొబా ఆయిల్..

మార్కెట్‌లో మనకు జొజొబా ఆయిల్ కూడా లభిస్తుంది. జొజొబా అనే మొక్కకు చెందిన గింజల నుంచి ఈ నూనెను తీస్తారు. ఈ మొక్కలు అమెరికాలోని ఎడారుల్లో పెరుగుతాయి. ఈ విత్తనాలను డీర్ నట్స్‌అని కూడా పిలుస్తారు. అమెరికన్లు తమ జుట్టుకు ఎక్కువగా జొజొబా ఆయిల్‌ను ఉపయోగిస్తుంటారు. జుట్టు బాగా పొడిగా మారిన వారు, తరచూ తలంతా పొడిగా మారుతున్న వారు ఈ నూనెను వాడాలి. జిడ్డు చర్మం అయ్యే వారు ఈ నూనెను వాడకూడదు. ఇక శిరోజాల సంరక్షణకు ఆలివ్ ఆయిల్ కూడా ఎంతో మేలు చేస్తుంది. ఇది జుట్టును మంచి కండిషనింగ్‌లో ఉంచుతుంది. గ్రీకులు ఆలివ్ ఆయిల్‌ను అధికంగా ఉపయోగిస్తారు. జుట్టు బాగా పలుచగా ఉన్నవారు, జుట్టు బాగా రాలిపోతున్న వారు ఆలివ్ ఆయిల్‌ను వాడితే మేలు జరుగుతుంది. ఇది శిరోజాల పెరుగుదలకు కావల్సిన పోషణను అందిస్తుంది.

ఆముదం..

మన పెద్దలు ఎంతో పూర్వం కాలం నుంచి ఆముదాన్ని జుట్టుకు ఉపయోగిస్తున్నారు. దీని వాసన కారణంగా చాలా మంది దీన్ని జుట్టుకు ఉపయోగించరు. కానీ దీన్ని తలకు మర్దనా చేసి 2 గంటల పాటు ఉండి తలస్నానం చేయాలి. ఇలా తరచూ చేస్తుంటే శిరోజాలు నల్లగా మారుతాయి. జుట్టు ఒత్తుగా పెరిగి దృఢంగా ఉంటుంది. ఆముదంతో ఇలా మసాజ్ చేస్తుంటే తలపై ఉండే ఇన్‌ఫెక్షన్లు కూడా తగ్గుతాయి. ఆముదం జుట్టుకు పెట్టడం ఇష్టం లేని వారు ఇలా మసాజ్ చేస్తే చాలు. ఎంతో ప్రయోజనం పొందవచ్చు. అలాగే బాదం నూనె కూడా జుట్టుకు ఎంతో మేలు చేస్తుంది. ఇది జిడ్డు లేని నూనె. జిడ్డు చర్మం ఉన్నవారు ఈ నూనెను తలకు వాడాలి. ఇది జుట్టుకు అవసరం అయిన పోషకాలను అందిస్తుంది. ఈ ఆయిల్‌ల ఓలిక్ యాసిడ్, లినోలిక్ యాసిడ్ ఉంటాయి. ఇవి శిరోజాలను సంరక్షిస్తాయి. జుట్టును ఇన్‌ఫెక్షన్ నుంచి రక్షిస్తాయి. ఇలా జుట్టు రకం, చర్మాన్ని బట్టి ఎవరికి తగిన హెయిర్ ఆయిల్‌ను వారు వాడితే అన్ని రకాలుగా ప్రయోజనాలను పొందవచ్చు.

## రోజూ మొలకలను తింటే ఎన్ని అద్భుతాలు జరుగుతాయో తెలుసా..?



తొలిఅడుగు, ఆరోగ్యం : ప్రస్తుతం మన జీవన విధానం పూర్తిగా యాంత్రికం అయిపోయింది. దీని వల్ల చాలా మంది అధిక బరువు బారిన పడుతున్నారు. దీన్ని తగ్గించుకునేందుకు అనేక మార్గాలను అనుసరిస్తున్నారు. చాలా మందికి అందం, ఆరోగ్యం పట్ల శ్రద్ధ పెరిగిందనే చెప్పాలి. ఆరోగ్య సూత్రాలను పాటిస్తున్న వారి సంఖ్య కూడా పెరుగుతోంది. అయితే వ్యాయామం చేయడం, ఇతర సూచనలు పాటించడం చేస్తుంటారు. కానీ పోషకాల విషయంలోనే సరైన ఆహారాన్ని తీసుకోరు. ఆరోగ్యం కోసం పోషకాలు కలిగి ఉండే ఆహారాలను తీసుకోవడం తప్పనిసరి. పోషకాల విషయానికి వస్తే మొలకల్లో ఉన్నన్ని పోషకాలు ఇతర ఏ ఆహారాల్లోనూ ఉండవనే చెప్పాలి. మొలకలను తినాలని చాలా మంది సూచిస్తుంటారు కూడా. పోషకాహార నిపుణులు కూడా ఇదే విషయం చెబుతుంటారు.

ఇలా తయారు చేయాలి..

శనగలు, పల్లీలు, మెంతులు, అవిసె గింజలు, బార్లీ గింజలు, పెసలు వంటి అనేక దినుసులు, గింజలు, విత్తనాలు మనకు అందుబాటులో ఉన్నాయి. వీటిల్లో పెసలను చాలా సులభంగా మొలకెత్తించి తినవచ్చు. ఒక రాత్రంతా పెసనలను నానబెట్టాలి. సుమారుగా 12 గంటల పాటు పెసలు నానిన తరువాత వాటిని తీసి ఒక శుభ్రమైన వస్త్రంలో వేసి మూటకట్టాలి. దీన్ని చీకటిగా ఉన్న ప్రదేశంలో పెట్టాలి. పొడి వాతావరణం ఉండాలి. ఇలా చేస్తే 1 నుంచి 2 రోజుల్లో మొలకలు వస్తాయి. ఇలా అన్ని రకాల గింజలను మొలకెత్తించి తినవచ్చు. దీంతో అనేక లాభాలను పొందవచ్చు. మొలకలను తినడం వల్ల ఫైబర్ సమృద్ధిగా లభిస్తుంది. ఇది జీర్ణశక్తిని పెంచుతుంది. తిన్న ఆహారం సరిగ్గా జీర్ణం అయ్యేలా చేస్తుంది. ఆహారంలో ఉండే పోషకాలను శరీరం సరిగ్గా శోషించుకునేలా చేస్తుంది.

నేరుగా తినకూడదు..

మొలకల్లో ఉండే ఫైబర్ బరువు తగ్గేందుకు కూడా సహాయ పడుతుంది. మొలకలను తింటే ఎక్కువ సేపు ఉన్నా ఆకలి వేయదు. కడుపు నిండిన భావనతో ఉంటారు. దీంతో జంక్ ఫుడ్ జోలికి వెళ్లరు. ఇది బరువు తగ్గేందుకు సహాయం చేస్తుంది. మొలకలతో వంటలు, సలాడ్స్ వంటివి చేసుకుని కూడా తినవచ్చు. మొలకలు తయారయ్యాక నేరుగా అలాగే తినకూడదు. ముందుగా వాటిని కాస్త కడగాలి. లేదంటే బ్యాక్టీరియా ఉంటుంది. ఇది నేరుగా మన శరీరంలోకి చేరుతుంది. ఆరోగ్య సమస్యలను కలగజేస్తుంది. మొలకలు తయారు అయ్యాక వాటిని కడిగి నీళ్లు లేకుండా చేసి పెనంపై కాస్త వేయించి తినాలి. లేదా అందులోనే కాస్త కారం,ఉప్పు చల్లి తినవచ్చు. మొలకల్లో విటమిన్లు ఎ, బి1, సి, బి6, కె ఉంటాయి. వీటితోపాటు క్యాల్షియం, ఐరన్, ఫాస్ఫరస్, మెగ్నిషియం, పొటాషియం సమృద్ధిగా ఉంటాయి. ఇవి ఎముకలను బలంగా, ఆరోగ్యంగా ఉంచుతాయి.

అనేక పోషకాలు..

మొలకల్లో ఒమెగా 3 ఫ్యాటీ యాసిడ్లు, ఫోలేట్ కూడా అధికంగానే ఉంటాయి. ఇవి రోగ నిరోధక శక్తిని పెంచడంతోపాటు శరీర నిర్మాణానికి దోహదం చేస్తాయి. కంటి చూపును మెరుగు పరుస్తాయి. మెదడు పనితీరు మెరుగు పడుతుంది. జ్ఞాపకశక్తి, ఏకాగ్రత పెరుగుతాయి. ఒత్తిడి, ఆందోళన తగ్గుతాయి. మొలకలను తింటే విటమిన్ ఎ సమృద్ధిగా లభిస్తుంది. ఇది కంటి చూపును పెంచడంతోపాటు కంటి సమస్యలను తగ్గిస్తుంది. మొలకల్లో అనేక ఎంజైమ్స్ ఉంటాయి. ఇవి మన శరీరానికి శక్తి అందేలా చూస్తాయి. దీని వల్ల ఉదయం మొలకలను తింటే రోజంతా చురుగ్గా ఉంటారు. ఉత్సాహంగా పనిచేస్తారు. ఎప్పుడూ నీరసం, అలసట అనేవి రావు. మొలకల్లో ప్రోటీన్లు అధికంగా ఉంటాయి. నాన్ వెజ్ తినలేని వారికి మొలకలు ఒక వరం అనే చెప్పవచ్చు ఇవి శరీరానికి శక్తిని అందించడంతోపాటు కండరాల నిర్మాణానికి దోహదం చేస్తాయి. ఇలా మొలకలతో అనేక ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చు.

# రచ్చ లేపిన లైగర్ బ్యూటీ.. అనన్య పాండే



తొలిఅడుగు, సినిమా అనన్య 2019లో "స్టూడెంట్ ఆఫ్ ది ఇయర్ 2" చిత్రంతో సినీ రంగంలోకి అడుగుపెట్టింది. ఈ సినిమాలో ఆమె నటనకు ఫిల్మ్‌ఫేర్ అవార్డు ఫర్ బెస్ట్ ఫీమేల్ డెబ్యూ కూడా లభించింది. ఆతర్వాత వరుసగా సినిమాలు చేసి ప్రేక్షకులను ఆకట్టుకుంది ఈ చిన్నది. అనన్య తన కెరీర్‌లో పతి పత్నీ ఔర్ వో, లైగర్, డ్రీమ్ గర్ల్ 2 వంటి చిత్రాల్లో నటించింది. బాలీవుడ్ బ్యూటీ అనన్య పాండే టాలీవుడ్ ప్రేక్షకులకు కూడా సుపరిచితురాలే. ఈ ముద్దుగుమ్మ 1998 అక్టోబర్ 30న ముంబైలో జన్మించింది. ఆమె తండ్రి చంకీ పాండే కూడా బాలీవుడ్‌లో ప్రముఖ నటుడు, తల్లి భావనా పాండే ఒక కాస్ట్యూమ్ డిజైనర్. అనన్య 2019లో "స్టూడెంట్ ఆఫ్ ది ఇయర్ 2" చిత్రంతో సినీ రంగంలోకి అడుగుపెట్టింది. ఈ సినిమాలో ఆమె నటనకు ఫిల్మ్‌ఫేర్ అవార్డు ఫర్ బెస్ట్ ఫీమేల్ డెబ్యూ కూడా లభించింది. ఆతర్వాత వరుసగా సినిమాలు చేసి ప్రేక్షకులను ఆకట్టుకుంది ఈ చిన్నది. అనన్య తన కెరీర్‌లో పతి పత్నీ ఔర్ వో, లైగర్, డ్రీమ్ గర్ల్ 2 వంటి చిత్రాల్లో నటించింది. లైగర్ ఈ బ్యూటీ తొలి తెలుగు చిత్రం. ఈ సినిమాలో విజయ్ దేవరకొండ సరసన ఆమె నటించింది, కానీ ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద విజయం సాధించలేదు. ఆ తర్వాత ఈ భామ ఓటీటీ ప్లాట్‌ఫామ్‌లపై దృష్టి సారించింది. గెహరాయియా, ఖో గయే హమ్ కహా, కంట్రోల్, కాల్ మీ బే వంటి ప్రాజెక్ట్‌లలో ఆమె నటన ప్రశంసలు అందుకుంది. ఆమె సోషల్ మీడియాలో చాలా యాక్టివ్‌గా ఉంటుంది. ఇన్‌స్టాగ్రామ్‌లో అనన్య భారీ ఫాలోయింగ్ ఉంది. వ్యక్తిగత జీవితంలో ఆమె పలుమార్లు ప్రేమ వ్యవహారాల గురించి వార్తల్లో నిలిచింది. ముఖ్యంగా నటుడు ఆదిత్య రాయ్ కపూర్‌తో ఆమె రిలేషన్‌షిప్ గురించి చర్చలు జరిగాయి, అయితే వారు విడిపోయినట్లు వార్తలు వచ్చాయి. అనన్య తన నటనతో పాటు ఫ్యాషన్ సెన్స్‌తో కూడా యువతలో పాపులర్ అయ్యింది.


# మేఘాలు చెప్పిన ప్రేమకథ

తొలిఅడుగు, సినిమా మత్తువదలరా, విటకకవి చిత్రాలతో ఆకట్టుకున్న నరేష్ అగస్త్య కథానాయకుడిగా 'మేఘాలు చెప్పిన ప్రేమకథ' పేరుతో ఓ మ్యూజికల్ రొమాంటిక్ డ్రామా రూపొందుతున్నది. విపిన్ దర్శకత్వంలో ఉమాదేవి కోట నిర్మిస్తున్న ఈ చిత్రం ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ దశలో ఉంది. త్వరలో సినిమాను విడుదల చేయనున్నారు. ప్రమోషన్‌లో భాగంగా ఈ సినిమా ఫస్ట్‌లుక్ పోస్టర్‌ని గురువారం మేకర్స్ విడుదల చేశారు. నాయకానాయికలు నరేష్ అగస్త్య, రబియా ఖాతూన్ అందంగా నవ్వుతూ ఈ పోస్టర్‌లో కనిపిస్తున్నారు. ఇది రొమాంటిక్ మ్యూజికల్ ఎంటైర్టైనర్ అని ఫస్ట్‌లుక్ పోస్టర్ చెప్పకనే చెబుతున్నది. పోస్టర్‌లోని పొగమంచు, ప్రశాంతమైన కొండప్రాంతం.. ఓ అందమైన గిటార్.. ఇవన్నీ ఇది సంగీత నేపథ్యంలో సాగే ప్రేమకథ అని చెబుతున్నాయి. సుమన్, ఆమని ముఖ్య పాత్రల్లో నటిస్తున్న ఈ చిత్రంలో రాధిక శరత్‌కుమార్ కీలక పాత్ర పోషిస్తున్నారు. ఈ చిత్రానికి కెమెరా: మోహన్‌కృష్ణ, సంగీతం: జస్టిస్ ప్రభాకరన్, ఆర్ట్: తోట తరణి, నిర్మాణం: సునేత్ర ఎంటైర్టైన్మెంట్స్ ప్రై.లిమిటెడ్




# అజయ్ దేవగన్ 'రైడ్ 2' టీజర్ రిలీజ్

తొలిఅడుగు, సినిమా బాలీవుడ్ నటుడు అజయ్ దేవగన్ ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం 'రైడ్ 2'. క్రైమ్ థ్రిల్లర్ నేపథ్యంలో వస్తున్న ఈ సినిమాకు రాజ్ కుమార్ గుప్తా దర్శకత్వం వహిస్తుండగా.. 2018లో ప్రేక్షకుల ముందుకు వచ్చిన రైడ్ సినిమాకు సీక్వెల్‌గా ఈ చిత్రం రాబోతుంది. రితేష్ దేశ్‌ముఖ్, వాణి కపూర్ కీలక పాత్రల్లో కనిపించబోతున్నారు. పనోరమా స్టూడియోస్ బ్యానర్‌పై భూషణ్ కుమార్, కుమార్ మంగత్ పాఠక్, అభిషేక్ పాఠక్, క్రిషన్ కుమార్ కలిసి సంయుక్తంగా నిర్మిస్తున్నారు. ఈ సినిమాను మొదట ఫిబ్రవరి 21 2025 మహాశివరాత్రి కానుకగా విడుదల చేద్దామనుకున్నారు మేకర్స్. కానీ అనుకొని కారణాల వలన వాయిదా పడింది. తాజాగా ఈ సినిమాను సమ్మర్ కానుకగా మే 01న ప్రేక్షకుల ముందుకు తీసుకురాబోతున్నట్లు ప్రకటించారు. ఈ సందర్భంగా మూవీ నుంచి టీజర్‌ను విడుదల చేసింది చిత్రబృందం. ఇన్‌కమ్ టాక్స్‌లో సీనియర్ అధికారి అయిన అమయ్ పట్నాయక్ (అజయ్ దేవగణ్) అటు రాజకీయ నాయకులతో పాటు బిజినెస్ మ్యాన్‌ల ఇంటిపై రైడ్‌లు చేస్తూ కంటిమీద కునుకులేకుండా చేస్తుంటాడు. అయితే అమయ్ పట్నాయక్‌కి ఒక రాజకీయ నేత ఇంటిపై ఐటీ రైడ్ చేయాలని ప్రభుత్వం నుంచి ఆదేశం వస్తుంది. ఈ క్రమంలోనే రైడ్ చేయడానికి ఇంటికి వెళ్లిన తర్వాత ఏం జరిగింది అనేది ఈ సినిమా స్టోరీ అని తెలుస్తుంది.




# ఈ సినిమాతో నాకు అనుబంధం.. ఎమ్మెల్యే మల్లారెడ్డి



తొలిఅడుగు, సినిమా కొన్నేళ్ల విరామం తర్వాత గాయకుడు ఎస్పీ చరణ్ నటుడిగా నటించిన చిత్రం 'లైఫ్' (లవ్ యువర్ ఫాదర్). పవన్ కేతరాజు దర్శకుడు. కిషోర్ రాఠీ, మహేష్ రాఠీ, రామస్వామిరెడ్డి నిర్మాతలు. శ్రీహర్ష, కషిక కపూర్ జంటగా నటించారు. ఏప్రిల్ 14న సినిమా విడుదల కానుంది. ఈ సినిమా ప్రీరిలీజ్ ఈవెంట్ హైదరాబాద్‌లో ఘనంగా జరిగింది. ఎమ్మెల్యే మల్లారెడ్డి ఈ కార్యక్రమానికి అతిథిగా విచ్చేసి మాట్లాడుతూ 'ఈ సినిమాలో నటించిన యువజంట శ్రీహర్ష, కషిక కపూర్ చూడ ముచ్చటగా ఉన్నారు. శ్రీహర్ష మా కాలేజీ స్టూడెంట్. ఆయన తండ్రి మా కాలేజీ ప్రిన్సిపల్. కాబట్టి ఈ సినిమాతో నాకు మంచి అనుబంధం ఉన్నట్టే. అందుకే ఈ ఈవెంట్‌లో పాల్గొన్నాను. దర్శకుడు పవన్ కేతరాజు మంచి సినిమానే తీసుకుంటాడని నమ్ముతున్నా. సినిమా పెద్ద విజయం సాధించాలి.' అని శుభాకాంక్షలు అందించారు. ఎస్పీ చరణ్ ఈ సినిమా చేయబట్టే ఈ సినిమా ఇంతబాగా వచ్చిందని, ఎస్పీబాలుగారు చరణ్‌ని మనకు బహుమతిగా ఇచ్చారని, ఆయన నటించిన ప్రతి సన్నివేశాన్నీ ఎంజాయ్ చేశానని దర్శకుడు పవన్ కేతరాజు కొనియాడారు. తన పాత్రను డిజైన్ చేసిన దర్శకుడికి ఎస్పీ చరణ్ కృతజ్ఞతలు తెలియజేశారు. ఇందులోని యువజంట శ్రీహర్ష, కషిక చాలా కష్టపడ్డారని, ఈ సినిమాతో వారికి తప్పక విజయం లభిస్తుందని ఎస్పీ చరణ్ ఆశాభావం వెలిబుచ్చారు. ఇంకా చిత్రయూనిట్ మొత్తం మాట్లాడారు. ప్రవీణ్, ఛత్రపత్రి శేఖర్, రఘుబాబు, భద్రం, షకలక శంకర్ తదితరులు ఇతర పాత్రలు పోషించిన ఈ చిత్రానికి కెమెరా: శ్యామ్ కె.నాయుడు, సంగీతం: మణిశర్మ.